


ఉష్ణోగ్రత (అంచనా) 29-6-2025

	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	35	27
తెనాలి	36	27
నరసరావుపేట	36	27
బాపట్ల	36	28
రెంటచింతల	36	27
చీరాల	36	28

ఆటోనగర్ అడియాసేనా?

- ఏళ్లుగా ఎన్నికల హామీలకే పరిమితం
- పలు పట్టణాల్లో రోడ్ల పక్కనే దుకాణాలు
- మెకానిక్‌లకు కలగానే ఆటోనగర్ల ఏర్పాటు

వేగవంతమైన నేటి జీవనంలో కూలి నుంచి ఉద్యోగి, వ్యాపారుల వరకు అందరికీ వాహనం తప్పనిసరైంది. అలాంటి వాహనం ఆగిపోతే వారి గమనం నిలిచిపోతోంది. ఈ పరిస్థితుల్లో వాహన దారులందరికీ మెకానిక్‌ల అవసరాలు పెరిగిపోయాయి. అయితే వారు ఎక్కడంటే అక్కడ ఎండ కు ఎండుతూ.. వానకు తడుస్తూ.. రోడ్ల పక్కన, చెట్ల కింద అవస్థలు పడుతూ వాహనదారుల అవసరాలు తీరుస్తుంటారు. ఇంతటి ముఖ్యమైన మెకానిక్‌లకు ఆశ్రయం కల్పించేలా ప్రతీ మున్సిపల్ పట్టణంలో ఆటోనగర్‌ను ఏర్పాటు చేయాలనేది ఏళ్లుగా డిమాండ్లు ఉన్నాయి. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో ఆటోనగర్‌ల ఏర్పాటు అడియాసగానే మారింది. ఆటో నగర్ ఏర్పాటు చేస్తారు.. తమ ఇబ్బందులు తీరుతాయి.. అని ఆశల్లో ఉన్న మెకానిక్‌ల కల కలగానే మిగిలిపోయింది. ఇక నేతల ఎన్నికల ప్రచారాల్లో ఆటోనగర్ అనేది ఒక హామీగా మారింది. ప్రభుత్వాలు మారుతున్నా ఆటోనగర్‌ల ఏర్పాటు ఏ మాత్రం ముందుకు సాగడంలేదు.



వినుకొండ చెక్‌పోస్టు సెంటర్‌లో ఇలా..

వినుకొండ: ఆటోనగర్ కోసం పసుపులేరు బ్రిడ్జిని ఆనుకుని ఐదు ఎకరాల స్థలం కేటాయించి హద్దులు ఏర్పాటు చేశారు. ఎన్నికలకు ముందు హడావుడిగా 2023లో బొల్లా బ్రహ్మనాయుడు మంజూరు చేయించారు. వర్షాల వల్ల ఈ స్థలం ముంపునకు గురైంది. పైగా ఆ భూమి రికార్డులు సక్రమంగా లేకపోవడంతో.. ఆటోనగర్ ఏర్పాటు ముందుకు సాగలేదు. ఎమ్మెల్యే జీవీ పసుపులేరు బ్రిడ్జి వద్ద జడ్పీకి చెందిన 12 ఎకరాల భూమిని పరిశీలించి ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.



చిలకలూరిపేట ఆటోనగర్‌లో మెయిన్ రోడ్డు

చిలకలూరిపేట: స్థానిక కోటప్పకొండ రోడ్డులో పోతవరం వద్ద 42 ఎకరాల్లో ఆటోనగర్‌ను ఏర్పాటు చేసి రూ.11.50 కోట్లతో రోడ్లు, విద్యుత్, కాల్వల నిర్మాణం చేశారు. 350 మంది దరఖాస్తు చేసుకోగా 90 మందికి ప్లాట్ల కేటాయించారు. అయితే పట్టణం నుంచి అక్కడకు ఎవరూ వెళ్లలేదు. వైసీపీ హయాంలో ఆటోనగర్ ప్లాట్లలోని మట్టిని అక్రమార్కులు తవ్వుకుని తరలించారు. ఆ గుంతలను పూడ్చుకోవడానికి అదనపు ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకొంది.



రేపల్లె : జెండాచెట్టుసమీపంలో ప్రధానరోడ్డు పక్కనే ఆటోలు



నరసరావుపేట: కర్నూలు రహదారి పక్కనే..



నరసరావుపేటలో కర్నూలు జాతీయ రహదారి పక్కన వాహన మరమ్మతులు

● నరసరావుపేట: నరసరావుపేటలో ఆటోనగర్ ఏర్పాటు 1985 నుంచి కాగితాల్లోనే ఉంది. వైసీపీ హయాంలో చిలక లూరిపేట రహదారిలో కనపర్రు సమీపంలో పదెకరాలను కేటాయించి శంకుస్థాపన చేసినా అది కార్య రూపం దాల్చలేదు. ఇక్కడ రెండు వేల కుటుంబాలు మెకానిక్ వృత్తిపై ఆధార పడి జీవిస్తున్నాయి. కనపర్రు దగ్గర స్థలం పట్టణానికి దూరంగా ఉం దని.. మరో చోట ఆటోనగర్ ఏర్పాటు చేయాలని మెకానిక్‌లు కోరుతున్నారు.

(ఆంధ్రజ్యోతి - న్యూస్‌నెట్‌వర్క్)

రెక్కాడితేనే కాని డొక్కాడని జీవితాలు మెకానిక్‌లవి. నిత్యం పనులు చేస్తేనే పూట గడుస్తోంది. అద్దె చెల్లించే స్థోమత లేక.. సొంత స్థలం లేక రోడ్ల పక్కన బంకులు ఏర్పాటు చేసుకుని.. వాహనాల మరమ్మతులు చేస్తూ జీవనం సాగిస్తుంటారు. అలాంటి వారి కోసం పట్టణ కేంద్రాల్లో ఆటోనగర్ల ఏర్పాటు ఏళ్లుగా కలగానే మారింది. మున్సిపాలిటీల పరిధిలో ఆటోనగర్‌ల ఏర్పాటు ఎన్నికల హామీకే పరిమితమైంది. పట్టణాలు విస్తరిస్తుండటంతో రోడ్డు మార్జిన్ల లో మెకానిక్ షెడ్లు నిర్వహించడం వారికి సమస్యగా మారింది. ట్రాఫిక్ నిబంధనలతో మెకానిక్‌లు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆటోనగర్ ఏర్పాటు కోసం ప్రజా ప్రతినిధులకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేదని మెకానిక్‌లు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆటోనగర్‌లను ఏర్పాటు చేయాలనే డిమాండ్లు తాజాగా మళ్లీ తెరపైకి వచ్చాయి. అయితే ఆటోనగర్‌ల ఏర్పాటులో ఎమ్మెల్యేల చిత్తశుద్ధి కొరవడిందన్న విమర్శలు వస్తున్నాయి.

- పిడుగురాళ్ల: పిడుగురాళ్ల, కొండమోడు సమీపంలో 2017-18లో

(మిగతా 8వ పేజీలో)



కౌలుకు రెక్కలు

వరి సాగుకు రైతుల ఆసక్తి

- ఎకరాకు 10 నుంచి 15 బస్తాలు ధాన్యం
- గత ఏడాది కంటే 4 నుంచి 5 బస్తాలు పెరుగుదల
- ఎకరాకు రూ.10 వేలు తగ్గిన మెట్ట కౌలు
- పత్తి, మిరప సాగుకు ఆసక్తి చూపని రైతులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

అడపాదడపా వర్షాలు.. ఉరకలెత్తుతూ వస్తోన్న కృష్ణమ్మతో రైతులు సాగుకు సమాయత్తమవుతున్నారు. వర్షాలు కురవకపోయినా జలాశయాల్లో నీటి నిల్వలు ఆశాజనకంగా పెరుగుతుండటంతో రైతుల్లో వరి సాగుకు భరోసా నెలకొంది. ఈ క్రమంలో ఎక్కువ మంది రైతులు వరి సాగుకు మొగ్గు చూపుతుండటంతో మాగాణి భూముల కౌలురేట్లు పెరిగాయి. గత ఏడాది ఆశాజనకంగా దిగుబడులతో పాటు ధర రావడంతో ఖరీఫ్‌లో ఎక్కువ మంది వరి సాగుకు ఆసక్తి చూపుతుండటంతో కౌలు పెరుగుదల కు ఒక కారణంగా ఉంది. నీటి వసతి, వరి సాగుకు అనుకూలమైన భూముల్లో ఎకరాకు 10 నుంచి 15 బస్తాల వరకు కౌలు ఉన్నట్లు రైతులు తెలిపారు. గత ఖరీఫ్‌లో ఎకరాకు 7 నుంచి 10 బస్తాల లోపు కౌలు ఉండగా ఇప్పుడు పెరిగింది. గత ఏడాది ఖరీఫ్, రబీలో వరి రెండు పంటలు పండింది. ఎకరాకు 35 నుంచి 40 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చింది. దీంతో ఈ సారి కూడా వరి రెండు పంటలు వేయవచ్చని కౌలు రేటును రైతులు పెంచారు. ఈ పరిస్థితుల్లో గతం కంటే అధికంగా ఖరీఫ్‌లో 1.34 లక్షల ఎకరాల్లో వరి సాగు

(మిగతా 8వ పేజీలో)

జగనన్న కాలనీల్లో భారీ అవినీతి

నాణ్యత పాటించలేదు.. సదుపాయాలపై నిర్లక్ష్యం ◆ జిల్లా అభివృద్ధి సమీక్షలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు(తూర్పు), జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మంత్రి అవాస యోజనలో గత ప్రభుత్వం చేపట్టిన జగనన్న కాలనీల్లో భారీ అవినీతి చోటు చేసుకుందని.. నిర్మాణాల్లో నాణ్యత పాటించలేదని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. కేంద్ర ప్రాజెక్టులు, పథకాలపై శనివారం డిస్ట్రిక్ డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్‌లో శనివారం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పెమ్మసాని మాట్లాడుతూ నాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలనీలు నివాస యోగ్యాలకు, ఊళ్లకు దూరంగా నిర్మించారన్నారు. మౌలిక సదుపాయాలు, రోడ్డు రవాణా, విద్యుత్, నీటి సరఫరా లేవన్నారు. కాలనీల్లో క్షేత్రస్థాయిలో సందర్శించి, త్వరలోనే సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. నెలలోపే సమస్యలను గుర్తించి పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అధికారులపై అసంతృప్తి

అంతకుముందు శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశానికి ఉన్నతాధికారుల గైర్హాజరుపై ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేశారు. అమృత్, రైల్వే బ్రిడ్జి పనులపై అధికారులను ప్రశ్నించారు. గోరంట్లలో అమృత్ 1 రిజర్వాయర్ పనుల ఆలస్యంపై ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టెండర్ల కాలపరిమితి ముగిసిందని, త్వరలో కొత్త టెండర్లతో పనులు ప్రారంభించి నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. కాజా టోల్ ప్లాజాలో సిబ్బంది విధులపై తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, జడ్పీ ఛైర్‌పర్సన్ హెనీక్రిస్టీనా అసంతృప్తి వ్యక్తం చేశారు. నేషనల్ హైవేలను శుభ్రంగా ఉంచుకోవాలని రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి అధికారులకు సూచించారు. రైల్వే స్టేషన్‌ల నుంచి రుద్రవరంకు తీసుకువెళ్లే వాహనాలకు టోల్ ట్యాక్స్‌ను మినహాయించాలని పెమ్మసాని రైల్వే అధికారులకు తెలిపారు.

- విజయవాడ వెస్ట్ బైపాస్ 93 శాతం పూర్తి అయిందని, సెప్టెంబరు చివరికి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.
- మంగళగిరి ఎయిమ్స్‌కి గుంటూరు నుంచి ర్యాంప్ నిర్మాణం అక్టోబరు చివరి నాటికి పూర్తి చేస్తామని అధికారులు చెప్పారన్నారు.
- నందివెలుగు ఆర్వోబీకి, వినుకొండ - గుంటూరు నేషనల్ హైవే - 544డీ టెక్నికల్ పనులు, గుంటూరు - నిజాంపట్నం పోర్టు అనుసంధానం పనులు అలైన్‌మెంట్‌కు అనుమతులు వచ్చాయన్నారు.
- అమృత్-2కు టెండర్లను జూలై 21లోపు పూర్తిచేసి, ఆగస్టులో పనులను ప్రారంభిస్తామన్నారు. జలజీవన్ మిషన్ పెండింగ్ బిల్లులు రూ.600 - 700 కోట్లు ఉన్నాయని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపారు.
- ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు 6 లక్షలు మందికి అందజేశారని, మరో 3 లక్షల కార్డులు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.
- కార్యక్రమంలో రాజ్యసభ ఎంపి అయోధ్యరామిరెడ్డి, కలెక్టర్ నాగలక్ష్మి, జెడ్పీ ఛైర్‌పర్సన్ హెన్రీ క్రిస్టినా, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, గళ్ళా మాధవి, తెనాలి శ్రావణ్‌కుమార్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, డిఆర్వో షేక్ ఖాజావలీ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నిర్ధారణకు ఐసీడీ కోడింగ్ తప్పనిసరి

● జీఎంసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుందరాచారి

గుంటూరు మెడికల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): వైద్య విద్యార్థులు ఇకపై తప్పనిసరిగా కేస్ షీట్లలో రోగుల వ్యాధి నిర్ధారణను ఐసీడీ (ఇంటర్నేషనల్ క్లాసిఫికేషన్ ఆఫ్ డిసీజెస్) కోడింగ్‌లోనే నమోదు చేయాలని గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్‌వీ సుందరాచారి తెలిపారు. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో శనివారం సైకియాట్రి పీజీ వైద్య విద్యార్థులకు ఐసీడీ 11పై జరిగిన వర్క్‌షాప్‌లో ఆయన ప్రసంగించారు. వైద్యులు తప్పనిసరిగా రోగుల వ్యాధి నిర్ధారణ చేసి ఆ జబ్బును ఐసీడీ కోడింగ్‌లోనే నమోదు చేయాలన్నారు. లక్షణాల ఆధారంగా మానసిక వ్యాధుల నిర్ధారణ చేస్తారని, దీనిని దృష్టిలో ఉంచుకుని ఐసీడీ కోడింగ్‌లో పేర్కొనాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణయశస్వి, విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ డీ ఫణిభూషణ్, సైకియాట్రి విభాగాధిపతి డాక్టర్ ఎస్ ఉమాజ్యోతి, డాక్టర్ వీవీ కిరణ్, కాటూరి వైద్య కళాశాల సైకియాట్రి విభాగాధిపతి డాక్టర్ కే సురేష్‌కుమార్‌తో పాటు పలు వైద్య కళాశాలల నుంచి 88 మంది పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలనతో వర్క్‌షాప్ ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ సుందరాచారి



ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య

సచివాలయ ఉద్యోగుల బదిలీల కోలాహలం

● ఉమ్మడి జిల్లా ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు కౌన్సెలింగ్

గుంటూరు సిటీ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో సచివాలయ ఉద్యోగుల బదిలీల కోలాహలం శనివారం ఆరంభం అయ్యింది. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం పరిధిలోకి వచ్చే ఇం జనీరింగ్ అసిస్టెంట్‌ల కౌన్సెలింగ్ ప్రక్రియ గుంటూరు జిల్లా పరిషత్ ఆవరణలో జరిగింది. పం చాయతీ రాజ్ గుంటూరు జిల్లా ఎస్ఈ బ్రహ్మ య్య ఆధ్వర్యంలో జరిగిన కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు మూడు జిల్లాల నుంచి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తరలివచ్చారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 872 మంది ఇంజనీరింగ్ అసి స్టెంట్‌లు ఆయా గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్నారు. వారిలో 473 మంది ఐదేళ్ల సర్వీస్ పూర్తి చేసుకొని బదిలీకి అర్హులుగా ఉన్నారని అధికారులు తెలిపారు. హేతుబద్ధీకరణ ప్రక్రియలో 513 ఇంజనీరింగ్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నట్లు తెలిపారు. వారిలో 283 మందికి క్లస్టర్లు ఉన్నాయని, 192 మందికి క్లస్టర్‌లు లేవని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం సూచించిన విధంగా 513 పోస్టుల్లో బదిలీ ప్రక్రియ జరుగు తుందని అధికారులు వెల్లడించారు. కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు పలువురు మహిళా ఉద్యోగులు చంటి పిల్లలను కూడా తీసుకొని వచ్చారు.



డీసీసీబీకి త్వరలో నూతన సీఈవో!

● ప్రతిపాదించిన ఛైర్మన్ మక్కెన ● అధికారులూ సమయపాలన పాటించాలని సర్క్యులర్

8



సీటీ శాఖలో బదిలీలకు రంగం సిద్ధం

● జాబితా సిద్ధం చేసిన అధికారులు
● జూలై 4 వరకు గడువు పొడిగింపు

పక్కాగా.. ఆస్తి పన్ను మదింపు

● ఆదాయం పెంచుకునే పనిలో పురపాలిక
● అక్రమాలకు చెక్ పెట్టే పనిలో నిర్మాణాల సర్వే ● సత్తెనపల్లిలో వేగంగా కొనసాగుతున్న ప్రక్రియ

8

మరో రైలు మార్గం.. సిద్ధం

- ◆ 4 నుంచి శ్రీకాళహస్తి లేన్‌లో రాకపోకలు
- ◆ తిరుపతి - నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌కు అనుమతి
- ◆ న్యూపిడుగురాళ్ల స్టేషన్-శావల్యాపురం వరకు పూర్తి

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

గుంటూరు డివిజన్ పరిధిలో మరో రైలు మార్గం సిద్ధ మైంది. చిరకాల స్వప్నమైన శ్రీకాళహస్తి రైల్వేలేన్ అందు బాటులోకి వచ్చింది. 2010-11లో 309 కిలోమీటర్ల రైల్వేలేన్ పనులు ప్రారంభించారు. అయితే తొలి దశలో న్యూ పిడుగు రాళ్ల నుంచి శావల్యాపురం వరకు నాలుగేళ్ల క్రితం ట్రాక్ నిర్మించారు. కొంతకాలంగా ఈ మార్గంలో సరుకు రవాణాకు గూడ్స్ రైళ్లను నడుపుతున్నారు. గూడ్స్ రైళ్ల రాకపోకలు జరుగుతున్నాయి. వచ్చే నెల 4 నుంచి ఈ మార్గంలో ప్రయాణికుల రైళ్ల రాకపోకలకు రైల్వే అధికారులు అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో నాందేడ్ - తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు రాకపోకలకు ఆమోదం తెలిపారు. న్యూ పిడుగురాళ్ల స్టేషన్ నుంచి శావల్యాపురం వద్ద పాత గోవా రైల్వేలైన్‌కు అనుసంధానం చేస్తారు. దీంతో 07189 నెంబరు గల నాందేడ్ - తిరుపతి రైలును ప్రతి శుక్రవారం నడపనున్నారు. అలాగే 07190 నెంబరు గల తిరుపతి - నాందేడ్ రైలును ప్రతి శనివారం నడప నున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను రైల్వేశాఖ విడుదల చేసింది. న్యూ పిడుగురాళ్ల నుంచి నెమలిపురి, రొంపిచర్ల, శావల్యాపురం, వినుకొండ స్టేషన్ల మీదగా రైలును నడప నున్నారు. ఈ రైలుకు కొత్తగా నిర్మించిన రొంపిచర్ల స్టేషన్‌లో స్టాపింగ్ ఇచ్చారు. ఈ రైలు ప్రస్తుతం గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు మీదగా తిరుపతికి నడుపుతున్నారు. దీనిని న్యూ పిడుగురాళ్ల స్టేషన్ నుంచి రొంపిచర్ల, వినుకొండ, దొనకొండ, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, కడప, రాజంపేట, రేణిగుంట మీదగా తిరుపతి రూట్‌కు మార్చారు. తొలిసారిగా శ్రీకాళహస్తి కొత్త రైల్వే లేన్‌లో తిరుపతి రైలును ఏర్పాటు చేస్తుండటంపై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మా ఏపీ ఎన్నికలకు సిద్ధం

తెనాలి అర్బన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ఏపీ ఎన్నికలకు సిద్ధం అవుతుందని సినీ దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు. పెదరావూరు స్టూడియోలో శనివారం విలేకర్లతో మాట్లాడుతూ పదవులకు పోటీ చేసే వారు తమ నామినేషన్ పత్రాలను సుల్తానాబాద్‌లోని మా ఏపీ కార్యాలయానికి జూలై 31లోగా పంపాలన్నారు. కార్యనిర్వాహక కమిటీకి పోటీ చేసే వారు రాష్ట్రానికి చెందినవారై ఉండాలన్నారు. ప్రసాద్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

6న తిరుపతిలో బీసీ ఆత్మగౌరవ భరోసా సభ

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

మంగళగిరి సిటీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో జూలై 6న బీసీ ఆత్మగౌరవ భరోసా బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. మంగళగిరిలోని సంఘం ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల సంక్షేమం, అభివృద్ధి, అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా అనేక దశాబ్దాల నుంచి బీసీ సంఘాలు పోరాడుతూనే ఉన్నాయన్నారు. ఫలితంగా ప్రభుత్వాలు కంటి తుడుపుగా పలు పథకాల పేర్లతో బీసీలకు కొద్దిపాటి మేలు చేశాయే తప్ప. సమగ్ర అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు. అన్ని వర్గాలకు తమ జనాభా దామాషా మేరకు అధికారంలో భాగస్వామ్యం కల్పించేందుకు సమైక్యంగా కృషి చేయాలన్నారు. అందుకు తొలి అడుగుగా ఏపీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్, అంబేడ్కర్-పూలే ఫౌండేషన్లు సంయుక్తంగా తిరుపతిలో నిర్వహిస్తున్న బీసీల ఆత్మగౌరవ భరోసా సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని శంకరరావు పిలుపునిచ్చారు. ఈ సభకు రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, ఎస్.సవిత హాజరవుతారని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు

పవర్ లిఫ్టింగ్‌లో షబీనాకు కాంస్యం



మంగళగిరి సిటీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కర్ణాటకలోని ధావన్‌గిరిలో జరుగుతున్న జూనియర్ నేషనల్ ఎక్విప్డ్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గుంటూరు జిల్లా తెనాలికి చెందిన షేక్ షబీనా 84 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించింది. షబీనా స్క్వాట్‌లో 202.5 కిలోలు, బెంచి ప్రెస్‌లో 97.5 కిలోలు, డెడ్ లిఫ్ట్‌లో 182.5 కిలోలు కలిపి మొత్తంగా 482.5 కిలోల బరువును ఎత్తి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. షబీనాను సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, గౌరవాధ్యక్షుడు మద్ది ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సకల కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ భాస్కరరావు, సంధాని అభినందించారు.

ఫిర్యాదుదారులతో సున్నితంగా మాట్లాడాలి

● డీఆర్ఎం సుధేష్ణ సేన్



సమావేశంలో పాల్గొన్న డీఆర్ఎం సుధేష్ణ సేన్

గుంటూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): సామాజిక మాధ్యమాల ద్వారా రైళ్లలో కలిగిన అసౌకర్యాలపై ప్రయాణికులు చేసే ఫిర్యాదులపై సంబంధిత సిబ్బంది ఎంతో జాగ్రత్తగా స్పందించాలని డివిజనల్ రైల్వే మేనేజర్ సుధేష్ణ సేన్ ఆదేశించారు. ఈ అంశంపై ఆమె కమర్షియల్ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. డీఆర్ఎం మాట్లాడుతూ ప్రయాణికులతో కఠినంగా మాట్లాడవద్దన్నారు. సమస్యని తదుపరి స్టేషన్‌లో పరిష్కరిస్తామని చెప్పి ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో సీనియర్ డీసీఎం ప్రదీప్‌కుమార్, సీనియర్ డీపీవో షాబాజ్ హనూర్, రైల్వే కమర్షియల్ కంట్రోలర్స్ పాల్గొన్నారు.

రేపే ఆఖరు..!

● విద్యుత్ అదనపు లోడు క్రమబద్ధీకరించుకోండి

● గుంటూరు సర్కిల్ ఎస్ఈ రమేష్

గుంటూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): గృహ విద్యుత్ కనెక్షన్‌ల అదనపు లోడు క్రమబద్ధీకరణకు గడువు ఈ నెల 30తో ముగియనున్నదని, విద్యుత్‌శాఖ కల్పించిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ చల్లా రమేష్ కోరారు. నగదు చెల్లింపుల్లో 50 శాతం తగ్గింపు కల్పించినట్లు చెప్పారు. కిలో వాట్‌కు రూ.2,200 (డెవలప్‌మెంట్ చార్జీలు రూ. 2వేలు, సెక్యూరిటీ డిపాజిట్ చార్జీలు రూ. 200) చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే ప్రత్యేక ఆఫర్‌తో కిలో వాట్‌కు 1,200 (డెవలప్‌మెంట్ చార్జీలు రూ.1000, సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ. 200) చెల్లిస్తే సరిపోతుందన్నారు. అలానే రెండు కిలో వాట్ అదనపు లోడ్‌కు రూ. 2,400, నాలుగు కిలో వాట్‌కు రూ.4,800 చెల్లించాల్సి ఉంటుందన్నారు. స్వచ్ఛందంగా చెల్లించే వారికే ఈ అవకాశం ఉంటుందని, విద్యుత్ శాఖ సిబ్బంది తనిఖీ చేసి, నోటీసులు అందజేస్తే పూర్తి స్థాయిలో చార్జీలు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ముగ్గురు డీజిల్ దొంగల అరెస్టు

పెదకాకాని, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ఆటో నగర్‌లో లారీల్లోని ఆయిల్ కాజేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు శనివారం పెదకాకాని పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... గుంటూరు శుద్ధపల్లి డొంకకు చెందిన సయ్యద్ అజాజ్, ఆనందపేటకు చెందిన షేక్ మున్నా, పొన్నూరు రోడ్డుకు చెందిన షేక్ నాగూర్ అనే ముగ్గురూ ఆటో నగర్లో రాత్రి ళ్లు రోడ్ల పక్కన ఉంచిన లారీల్లో డీజిల్ చోరీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక లారీ యజమాని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ముగ్గురు నిందితులను అదుపులో తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. నిందితుల నుంచి ఆటో, 130 లీటర్ల డీజిల్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను కోర్టుకు హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

పోలీసు శాఖకు బొలెరో వాహనం విరాళం

●చలపతి ఎడ్యుకేషన్ సొసైటీ అందజేత

తాడికొండ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా పోలీసు శాఖకు చలపతి ఎడ్యుకేషన్ సొసైటీ చేయూతనిచ్చింది. విద్యా సంస్థల అధినేత, మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు రూ.10.50 లక్షల విలువైన బొలెరో వాహనాన్ని జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్‌కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వైవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజా కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. నిత్యం ప్రజలకు విలువైన సేవలు అందిస్తున్న పోలీసులకు వాహనం సమకూర్చడం ఎంతో తృప్తి నిచ్చిందన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖకు వైవీ ఆంజనేయులు అందించిన సహకారం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోతడక చలపతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా నాగ శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ రమణ కుమార్, తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, తాడికొండ సీఐ కె.వాసు, ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్పీ సతీష్‌కుమార్‌కు వాహన తాళాలను అందజేస్తున్న చైర్మన్ వైవీ ఆంజనేయులు

'చలపతిలో' ఆల్ ఇండియా ఓపెన్ చెస్ టోర్నమెంట్



చెస్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు

తాడికొండ(లాం)జూన్ 28 (ఆంధ్రజ్యోతి): లాం చలపతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో ఆనంద్ చెస్ వింగ్స్ సహకారంతో రెండు రోజుల ఆల్ ఇండియా అండర్ 19, ఓపెన్ చెస్ టోర్నమెంట్-2025 పోటీలు శనివారం ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. విజేతలకు రూ.1,20,000 నగదు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 220 మందికి పైగా రిజిస్టర్ అయ్యారని, ఏపీ నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా నుంచి కూడా క్రీడాకారులు విచ్చేశారని తెలిపారు. ఆనంద్ చెస్ వింగ్స్ డైరెక్టర్ గోపినాథ్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ భాను పాల్గొన్నారు.

అప్పు చెల్లించలేక ఆత్మహత్యాయత్నం

తెనాలి మారీసుపేట, జూన్28 (ఆంధ్రజ్యోతి): వ్యాపారంలో నష్టాలు రావడంతో.. అప్పులు తిరిగి చెల్లించ లేక ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం స్థానిక సుల్తానాబాద్‌కు చెందిన దామర్ల రామకృష్ణ స్వర్ణకారుడిగా జీవనం సాగిస్తున్నారు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వ్యాపారంలో నష్టాలు రావడంతో దాదాపుగా రూ. 48 లక్షలు అప్పులు చేశారు. అప్పులు చెల్లించలేక కోర్టును ఆశ్రయించి, రుణం ఇచ్చిన వారికి ఐపీ నోటీసులు పంపారు. వారు నివసించే ప్రాంతానికి చెందిన ఏసుబాబు తన రూ. 10 లక్షల అప్పు చెల్లించాలంటూ ఒత్తిడి చేయడంతో.. మనస్తాపం చెందిన రఘురామకృష్ణ పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఏసుబాబు ఒత్తిడి కారణంగానే రఘురామకృష్ణ ఆత్మహత్యాయత్నం చేశారని భార్య, తల్లి ఆరోపించారు. పోలీసులు విచారణ చేపట్టారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	101, 109, 120
చికెన్ విత్ స్కిన్(కిలో)	194.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	204.00

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004,
ఫోన్ : 0863-2337730, మెయిల్ ఐడి: sbi.05256@sbi.co.in

Rule 8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ కాంద్రకుంట వెంకటేశ్వర్లు,** తండ్రి : రాములు, డోర్ నెం.19-10-93, చాకలికుంట, ఏటుకూరు రోడ్డు, గుంటూరు - 522003. **వేరొక చిరునామా:** డోర్ నెం.3-216కు పడమర వైపు, వార్డు నెం.3, దాచేపల్లి, పల్నాడు జిల్లా - 522414 వారు **తేది: 03-04-2025** నాటికి **రూ.13,30,128/-** (అక్షరాల పదమూడు లక్షల ముప్పై వేల నూట ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.03-04-2025**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.26-06-2025**న **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/చట్టబద్ధ వారసులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది: 03-04-2025** నాటికి **రూ.13,30,128/-** (అక్షరాల పదమూడు లక్షల ముప్పై వేల నూట ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైన మొత్తములు చెల్లించినచో తీసివేయబడును) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/చట్టబద్ధ వారసులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.


చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

శ్రీ కాంద్రకుంట వెంకటేశ్వర్లు, తండ్రి : రాములు గారికి చెందిన ఆస్తి: గుంటూరు జిల్లా (ప్రస్తుతం పల్నాడు జిల్లా), నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గురజాల సబ్-డిస్ట్రిక్ట్, దాచేపల్లి మండలం, దాచేపల్లి గ్రామం, దాచేపల్లి యొక్క డి.నెం.995/15-1, 3వ బ్లాక్‌లోని 111.11 చ॥గ॥లు లేదా 93.33 చ॥మీ॥లు లేదా 1000 చ॥అ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అందు డోర్ నెం.3-216కు పడమర వైపున నిర్మించిన ఆర్‌సిసి భవనం. **హద్దులు: తూర్పు** : షేక్ ఖాసిమ్ మొ॥ వారికి చెందిన ఆస్తి - 25'.0", **దక్షిణం** : షేక్ పకీర్ అహ్మద్ గారికి చెందిన ఆస్తి - 40'.0", **పడమర** : పంచాయితీ బజారు - 25'.0", **ఉత్తరం** : కాంద్రకుంట అచ్చమ్మ గారికి చెందిన ఆస్తి - 40'.0". **(రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.92/2013, తేది.08.01.2013 ప్రకారం)**

తేది : 26-06-2025
ప్రదేశం : గుంటూరు

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



ఉద్యోగావకాశాలు

➾ అమెరికాలో మన తెలుగు వారి ఇంటిలో వంట పని మరియు బేబీ కేర్ టేకర్‌గా చేయుటకు ఆడ మనిషి కావలెను. అమెరికా వీసా ఉన్న వారు మాత్రమే సంప్రదించగలరు. మంచి జీతం ఇవ్వబడుతుంది. సంప్ర॥ 8179834027, వాట్సాప్ నెం: 7386338987. AJG-239422

➾ NK అగ్రో ఎక్స్‌పోర్ట్ Pvt.Ltd, తోడేళ్ళగూడెం గ్రా, దోర్నకల్ మం, మహబూబాబాద్ జిల్లాలో పని చేయుటకు చిల్లిపౌడర్ మెషినరీ ఆపరేటర్స్-3 No.s కావలెను. అర్హత : ITI / పాలిటెక్నిక్ డిప్లొమా (ఏదైనా బ్రాంచ్), మెషీన్ ఆపరేటర్‌గా 3 నుండి 4 సం.లు అనుభవము వుండాలి. సంప్ర॥ 9949976505, మెయిల్ : hr@nkexpo.com AJG-238772

➾ Wanted a well experienced Principal Wanted Eng. P.S. Social Staff for 8th to 10th. Contact : Sarojini Vidyalayas, Prathipadu & Pulladigunta, Guntur (Dt), Ph : 9491213407, 9542547509. AJG-239200

➾ గుంటూరులో ఏజెన్సీ ద్వారా ప్రముఖ గవర్నమెంట్ హాస్పిటల్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేయుటకు ఆసక్తిగల యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు ESI / PF సౌకర్యం కలదు. సంప్రదించగలరు. ✆ 96665 61695 AJB-374

➾ గుంటూరు సిటీలోని కొటక్ మహీంద్ర బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు 10th, పాస్, 50 సం॥పై వయస్సు వారు కావలెను. సంప్ర॥ 7036761665. AJG-239196

➾ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు యువతీ, యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం లేక కమీషన్ ఇవ్వబడును. సంప్ర॥ 98665 61116 AJG-239418

➾ దయానంద వేద గురుకులం, రాయపూడి గ్రామం, తుళ్ళూరు (మం), BSC/MSC గణితం / సైన్స్ విద్యార్హతలు కలిగిన మెయిల్ ట్యూటర్ కమ్ వార్డెన్ కావలెను. గురుకుల వాతావరణంలో పనిచేయగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు. సెల్ : 99859 78380 AJG-239280

➾ తెనాలి కటివరం - కోపల్లె రోడ్డు మా వెంచర్ శ్రీ వేద ఇన్‌ఫ్రా నందు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలవారు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 7780569086, 9849055852. AJG-239279

➾ High school Biology, Physics, Hindi, social, PET, computer operator and mother teachers. Sri Vidhya High School, NGGOs colony, Gnt. Cont : 9701022900 SSD-1476

➾ ప్రముఖ ఆడిట్ ఆఫీస్ నందు Qualified or Semi-qualified Chartered Accountant's మరియు B.Com+Tally ERP అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. అడ్రస్ : 4/17, బ్రాడీపేట, గుంటూరు. ఫోన్ : 8886411177 RK-2295

➾ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం కలదు. జీతం 18k సంప్ర. 9848999184 / 9640648899 AJH-15081

అమ్మకము

➾ గుంటూరు కార్పొరేషన్ లాల్‌పురం గ్రామం ఇళ్ళ ప్రక్కన వెంచర్‌లో 167 గజాల స్థలం అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్, సంప్ర॥ 98668 88668. AJG- 239199

➾ 40 లక్షల విలువ చేసే, లైట్ వెయిట్ రాళ్ళు తీసే సెమీ ఆటోమేటెడ్ ప్లాంట్ & మెషినరీ మొత్తంగా కేవలం 15 లక్షలకు మాత్రమే అమ్మబడును. ఫోన్ : 9676991122 AJG- 239182

రియల్ ఎస్టేట్

➾ సత్తెనపల్లి మున్సిపల్ పరిధిలో రఘురామ్ నగర్ పక్కన కొత్త బైపాస్ రోడ్ - గుంటూరు రోడ్ మధ్యలో AGKM డిగ్రీ కాలేజ్ వెనుక 60 అ॥ రోడ్ ఫేస్‌లో CRDA అప్రూవల్‌తో 150 గ॥ నుండి ఓపెన్ ప్లాట్స్ కలవు. సంప్ర॥ +91 98665 61116. AJG-239417

➾ శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు బిల్డింగ్స్ కొను॥ అమ్ము॥ మరియు లోన్స్ కొరకు సంప్ర॥ చంద్రమౌళినగర్, 7/2, ఎన్టీఆర్ స్టేడియం మెయిన్ గేటు ఎదురు రోడ్డు, సెల్ : 98490 38672, 81869 46260. AJG-239412

➾ తెనాలి మరియు పరిసర ప్రాంతాలలో ఇల్లు, ఇళ్ళ స్థలాలు కొనదలచిన మరియు అమ్మవలసిన వారు సంప్రదించండి : 7981259932, 8008606975. AJG-210444

తెనాలిలో అతి తక్కువ ధరకే CRDA ప్లాట్లు

తెనాలి 10KM పరిధిలో మరియు పరిసర ప్రాంతాలలో ఎక్కడ లేని విధంగా తక్కువ ధరకే CRDA వారి అప్రూవల్ పొందిన ప్లాట్లు కలవు. (13 వెంచర్లు దిగ్విజయంగా పూర్తి చేసిన ఆంజనేయ హౌసింగ్ ఎస్టేట్ (ప్రై॥లి॥) వారి మారుతి డెల్టా సిటీ వెంచర్ నందు 150, 167, 200, 250 చ॥గ॥లో లభ్యం.

సంప్రదించండి : 99859 65201 9032 33 11 99

➾ గుంటూరు నగరంలోని 3rd ఫేజ్, గొల్లపూడి to చెన్నై హైవే 200 అడుగుల (మాస్టర్ ప్లాన్) రోడ్ దగ్గరలో పుష్కలమైన మంచి నీటిని గుంటూరు నగర వాసులకు అందిస్తున్న అతి మెరకైన ప్రాంతంలో 25 ఎకరాల మెగా C.R.D.A ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్, విల్లాస్ కొరకు సంప్ర॥ శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, చంద్రమౌళినగర్, 7/2, NTR స్టేడియం దగ్గర, గుంటూరు. సెల్ : 98490 38672, 81869 46260. AJG-239409

➾ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. Ph: 73823 96677. SAAA-928

స్థలం అమ్మకము

➾ గుంటూరు షాప్ ఎంప్లాయిస్ కాలనీ, మెయిన్ రోడ్, బస్టాండ్ దగ్గరలో పడమర 22.1/2 అడుగులు, దక్షిణం 30 అడుగులు, 76.1/2 గజముల కార్నర్ స్థలం అమ్మకానికి కలదు. సంప్ర॥ 9441033069. AJG-239189

PLOT FOR SALE

➾ గుంటూరు శిల్పారామంకు 3 కి.మీ. IRR 80 అ. రోడ్డు దగ్గర, పలకలూరు 150 అ. రోడ్డు మెగా వెంచర్‌లో, న్యూ సచివాలయం దగ్గర, కంతేరు, పొన్నెకల్లులో, VJA బందరు రోడ్డులో CRDA ప్లాటు. 70% బ్యాంక్‌లోన్ ✆ 99859 40379 AJB-132

ఇల్లు అమ్మకము

➾ గుంటూరు బ్రాడీపేట 4/15 నందు 250 గజాల స్థలంలో గల 2 అంతస్తుల పాత భవనం పడమర ఫేసింగ్ భవనం అమ్మకం. సంప్ర : 99085 12652 AJB-235533

➾ మార్టూరు గవర్నమెంట్ హాస్పిటల్ బ్యాక్ సైడ్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును. 3.5 సెంట్లు. కొనదలచిన వారు వెంటనే సంప్రదించండి. 50లక్షలు. సెల్ : 73374 56808 AJT-239880

FLAT FOR SALE

➾ తెనాలి కొత్తపేట, అష్టలక్ష్మి గుడి దగ్గర మహాలక్ష్మి టవర్స్, ఫ్లాట్ నెంబర్ - 402లోని డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 6305370456 AJG-239282

➾ గుంటూరు వసంతరాయపురం మెయిన్ రోడ్ నీళ్ల ట్యాంకీల ప్రక్కన గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న సాయి చంద్రిక రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ నందు త్రిపుల్ బెడ్ రూమ్ తూర్పు ఫేస్ 1730 sft, 5th ఫ్లోర్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 78421 43186 SJA-129

➾ పొన్నూరు రోడ్డు ఐ పి డి కాలనీ మెయిన్‌రోడ్ ఆనంద్ నిలయం అపార్ట్‌మెంట్లో ఫుల్ ఫర్నిష్డ్ 2Bhk, వెస్ట్ ఫేసింగ్ 1000 Sft, కలిగిన ఫ్లాట్ అమ్మబడును. ఫోన్ : 9866029854, 63027 46458 RK-2294

అద్దెకు

➾ గుంటూరు, లాలాపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వెనుక తూర్పు దిక్కు వాకిలి క్రింద 800 Sq.ft పైన 800 Sq.ft షోరూమ్ / షాపులకు అద్దెకు కలదు. విడి విడిగా కూడా ఇవ్వబడును. సెల్ : 99481 97803. AJG- 239198

➾ గుంటూరు, అరండల్‌పేట 11/1 వలైను, డోర్ నెం. 6-11-42 నందు గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీస్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. 7396887273, 9492716403 AJG- 239314

➾ అంకమ్మనగర్ మెయిన్ రోడ్, యస్సీ బంగ్లా ఎదురు 24 గం. మంచినీటితో ఫ్యామిలీకి, బ్యాచిలర్స్‌కు రెండు గదుల పోర్షన్ మరియు 3వ ఫ్లోర్‌లో డబుల్ రూమ్ అద్దెకు గలవు. సెల్ : 99591 25860 RK- 2282

బోర్ వెల్స్

➾ విజయ బోర్ వెల్స్ : 4-1/2, 6-1/2; 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887. AAA-10209

చెదల నివారణ

➾ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5 సం॥ గ్యారంటీ. AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజారు, గుంటూరు. ఫోన్ : 8978672824, 9848131213 AA-929

లీకేజీ సమస్యలా?

➾ బాత్ రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజీపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892 AJG-239197

బిల్డింగ్ డిమాలిష్

➾ పాత బిల్డింగ్స్, పెంకుటిళ్ళు, రేకుల షెడ్లు, పగలకొట్టబడును మరియు పాత కలప, ఐరన్ రేకులు, సిమెంట్ రేకులు కొనబడును. ఫోన్ : 9849481424, 80746 77449. AJG-210666

పాత బిల్డింగ్ పగులకొట్టబడును

➾ పాత పెంకుటిల్లు, పాత రేకుల షెడ్లు, పాత కలప కొనబడును. పాత దర్వాజాలు, పాత కిటికీలు కొనబడును. పాత సిమెంట్ రేకులు, ఐరన్ రేకులు కొనబడును. గుంటూరు. సంప్ర॥98850 16500, 95051 21245 AJG-238769

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

ఎడ్యుకేషన్

➾ లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2026, అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. క్రొత్త బ్యాచ్ ప్రారంభ తేది : 17-07-25. శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. సెల్ : 73967 55801, 73865 51911. NAM-61

ఒకే సం॥లో టెన్త్, ఇంటర్

➾ ఒకే సం॥లో టెన్త్, ఇంటర్ (అన్ని గూపులు) APOSS, NIOS, ఆంధ్ర, నాగార్జున యూనివర్సిటీల డిగ్రీ, పీజీ అన్ని గూపులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. విజయవాణి హై స్కూల్, కటివరం, తెనాలి. సెల్ : 9347847778 AJG-239272

SPOKEN HINDI

➾ Learn Online / Offline Spoken Hindi / English, French & German within 30 Days. 100% Guarantee for all Ages. Free Demo. ✆ 98495 42456. AJB-208

CHANGE OF NAME

➾ యంపరాల శ్రీదేవి W/o. యంపరాల వెంకటేశ్వరరావు, డోర్ నెం. 4-102/3, పొత్తూరు, గుంటూరు- 522005, కాపురస్థురాలినైన నేను వ్యక్తిగత కారణాల వల్ల నా పేరును యంపరాల శ్రీదేవి నుండి యంపరాల నాగరాజ గా మార్చుకున్నాను. కావున ఇపో నుండి నన్ను యంపరాల నాగరాజ గా పిలుస్తారు. AJG-238773

SHARES

➾ షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్, ఫండమెంటల్స్ & టెక్నికల్స్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యులర్ / సండే బ్యాచ్) ఫ్యాకల్టి బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్, GNT, Cont : 98854 69566. RK-620

జ్యోతిష్యాలయం

➾ పండిత్. S. రాఘవేంద్రశాస్త్రి గారు. మీ సమస్యలకు ఫోన్ ద్వారా పరిష్కారమార్గం చెప్పబడును. స్త్రీ పురుషులకు ఎటువంటి కఠిన సమస్యలున్న దుర్గాదేవి పూజ హోమం ద్వారా శాశ్వత పరిష్కారం చూపించబడును. సెల్ : 9948667577 AJO-240908

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్‌ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్ట భద్రత

● కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలు

గుంటూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీసు అధికారులను కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా శనివారం కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్‌ను కలెక్టర్ సందర్శించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ సీలు తెరిపించి సీసీ టీవీ పని తీరు, అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో షేక్ ఖాజావలి, గుంటూరు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, అడిషనల్ ఫైర్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, ఆర్ అండ్ బీ సివిల్ డీఈఈ ఏ నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీరామమూర్తి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బిల్లా సునీల్, నాయుడు ఓంకార్ (టీడీపీ), వై.వి.సుబ్బారావు(బీజేపీ), చిరతనగండ్ల వాసు(బీఎస్పీ), వై నేతాజీ (సీపీఎం), గుంటూరు పశ్చిమ మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎలక్షన్ సెక్షన్ పర్యవేక్షకురాలు మల్లేశ్వరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు నగరపాలక సంస్థలో కౌన్సిల్ సమావేశం

గుంటూరు కార్పొరేషన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థలో కౌన్సిల్ సమావేశాన్ని ఈనెల 30వ తేదీ నిర్వహిస్తున్నట్లు కౌన్సిల్ సెక్రెటరీ బి.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన జరిగే సమావేశంలో కమిషనర్, నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల అధిపతులు, కార్పొరేటర్లు పాల్గొంటారని అన్నారు.



అధికారులతో సమావేశమైన మేయర్ రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు

సమగ్ర సమాచారంతో అధికారులు హాజరుకావాలి

● నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర

గుంటూరు కార్పొరేషన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశానికి అధికారులు సమగ్ర సమాచారం, వివరాలతో హాజరుకావాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి శనివారం కమిషనర్ చాంబర్‌లో సోమవారం జరగబోయే కౌన్సిల్ సమావేశంపై ప్రత్యేక సమావేశం జరిగింది. మేయర్ రవీంద్ర మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు అడిగిన ప్రతి ప్రశ్నకు తగిన సమాధానం, సమగ్ర వివరాలతో విభాగాధిపతులు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రధానంగా వార్డుల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిపాదనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులు గతంలో అడిగిన ప్రశ్నలకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటీఆర్) సిద్ధం చేయాలన్నారు. సమావేశానికి విభాగాధిపతులు హాజరుకావడంతో పాటు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాస్, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటీ ప్లానర్ రాంబాబు, సీఎంఓహెచ్ డాక్టర్ అమృతం తదితరులు పాల్గొన్నారు.

నోడల్ అధికారులు అన్న క్యాంటీన్ పర్యవేక్షణ చేయాలి

అన్న క్యాంటీన్లను నోడల్ అధికారులు ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని, క్యాంటీన్లలో ఆహార సరఫరాకి నిర్దేశిత సమయాన్ని పాటించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. ఆర్టీవో ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాంటీన్‌ని శనివారం కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లను నోడల్ అధికారులు ప్రతి రోజు పరిశీలించి, మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు నిర్దేశిత సమయంలో ఆహారం అందించేలా, క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అక్షయపాత్ర సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు.

కల్తీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

గుంటూరు(తూర్పు), జూన్ 28(ఆంధ్రజ్యోతి): కల్తీ విత్తనాలు, ఎరువులను తయారు చేస్తున్న కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక కొత్తపేట, మల్లయ్య లింగం భవన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్తీల కారణంగా రైతు ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో విత్తనాల కంపెనీలపై తనిఖీలను వేగవంతం చేయాలన్నారు. గుర్తింపు పొందిన కంపెనీల వద్దే విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. సమావేశంలో కంజుల విఠల్‌రెడ్డి, పీవీ జగన్నాథం, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొల్లి రంగారెడ్డి, పాల్గొన్న రైతు సంఘ నాయకులు

5న జరిగే నిరసనలను జయప్రదం చేయాలి

గుంటూరు(తూర్పు), జూన్ 28 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఛార్జీల పెంపుదలకు నిరసనగా జూలై 5న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ కోరారు. స్థానిక కొత్తపేట, మల్లయ్య లింగం భవన్లో శనివారం ధర్నాకు సంబధించిన గోడప్రతులను ఆవిష్కరించి, వివరాలను వెల్లడించారు. కార్పొరేట్లకు అనుకూలంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజలపై భారాలు మోపుతున్నాయని విమర్శించారు. ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ లేబర్ కోడ్‌లకు వ్యతిరేఖంగా జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఏపీలో పని గంటల పెంపుదల సరైనది కాదన్నారు. పోరాడి సాధించిన హక్కులను హరిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. సమావేశంలో మేడా హనుమంతురావు, సత్యనారాయణ, అకిటి అరుణ్‌కుమార్, పుప్పాల సత్యనారాయణ, కోట మాల్యాద్రి, వలీ తదితరులు పాల్గొన్నారు.



గోడప్రతులను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

మైక్రో ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం

● కేంద్ర మంత్రి పెమ్మసాని పిలుపు

గుంటూరు మెడికల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మానవాళితో పాటు సమస్త జీవ జాతులకు ప్రాణాంతకంగా మారిన మైక్రో ప్లాస్టిక్ భూతాన్ని కలసికట్టుగా తరిమేద్దామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజారోగ్యాన్ని, పర్యావరణాన్ని ప్రమాదంలోకి నెడుతున్న ప్లాస్టిక్ భూతం మనకొద్దు అంటూ జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల హరి రూపొందించిన గోడ ప్రతులను శనివారం కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్ కాన్ఫరెన్స్ హాల్‌లో కేంద్ర మంత్రి పెమ్మసాని, కలెక్టర్, శాసన సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సూక్ష్మరేణువులు మనిషి శరీరంలోకి ప్రవేశించి కేన్సర్ వంటి జబ్బులకు కారణమౌతున్నట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారని ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, గళ్లా మాధవి, తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో ప్లాస్టిక్ వ్యర్థాలు చెత్తలోనే, మురుగు కాల్వల్లోనే కనిపించేవని, ప్రస్తుతం అవి గాలి, నీరు, మట్టి, వాతావరణంలోకి ప్రవేశించి మనిషి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, ముత్తినేని రాజేష్, ముప్పా వేణుబాబు, కూరంగి శ్రీనివాసరావు, వడ్డే సుబ్బారావు, కదిరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న పెమ్మసాని, మాధవి, రామాంజనేయులు, నాగలక్ష్మీ

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించేలా ప్రత్యేక కౌంటర్లు

● గుంటూరు సర్కిల్ ఎస్ఈ రమేష్

గుంటూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): నెలాఖరు సందర్భంగా వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించేలా ఆదివారం శెలవుదినం అయినప్పటికీ విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు అందుబాటులో ఉంటాయని గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ చల్లా రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ప్రత్యేక కౌంటర్లులో బిల్లులు చెల్లించవచ్చన్నారు. అంతేగాక ఫోన్‌పే, గూగుల్‌పేలతో పాటు ఏపీ సీపీడీసీఎల్ యాప్ ద్వారా బిల్లుల చెల్లింపులు చేసుకోవాలని కోరారు.

మాజీ ప్రధాని పీవీ సేవలు అజరామరం

గుంటూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): భారత రాజకీయ చరిత్రలో మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు అజరామర నేతగా నిలిచారని అర్థశాఖోపన్యాసకుడు సీహెచ్ సుబ్బారెడ్డి తెలిపారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో పీవీ నరసింహారావు జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన పీవీ భారత రాజకీయాలలో దాదాపుగా ఐదు దశాబ్దాల పాటు శాసనసభ్యునిగా, సీఎంగా, లోక్‌సభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా, దేశానికి ప్రధానిగా విశిష్ట సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, రాజ్యాంగ చర్చావేదిక కార్యదర్శి అవధానుల హరి, జయకుమార్, గుప్తా తదితరులున్నారు.

వైద్య విద్యార్థినుల వసతి గృహం అభివృద్ధి

గుంటూరు మెడికల్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): గుంటూరు వైద్య కళాశాల అనుబంధ మహిళా వైద్య విద్యార్థినుల వసతి గృహంలో వెయిటింగ్ హాల్‌ను సుమారు రూ.10 లక్షల వ్యయంతో అభివృద్ధి చేశారు. అభివృద్ధి చేసిన వెయిటింగ్ హాల్‌ను శనివారం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్వీ సుందరాచారీ ప్రారంభించారు. అనంతరం వసతి గృహం ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జీఎంసీ పూర్వ విద్యార్థులు డాక్టర్ భవనం హనుమా శ్రీనివాసరెడ్డి, ఎఆర్ఐ డాక్టర్ శ్రీరామమూర్తి, ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ సాల్మన్ రాజు, మెన్స్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ గుత్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంత కాదనుకున్నా కాంగ్రెస్ మన వారసత్వ పార్టీయే

● మాజీ మంత్రి అంబటి

గుంటూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): 'ఎంత కాదనుకున్నా కాంగ్రెస్ మన వారసత్వ పార్టీ' అని మాజీ మంత్రి, వైసీపీ గుంటూరు పశ్చిమ సమన్వయకర్త అంబటి రాంబాబు అన్నారు. పశ్చిమ సమన్వయకర్తగా నియమితులైన ఆయన ఆధ్వర్యంలో శనివారం జీటీ రోడ్డులోని ఏ 1 కన్వెన్షన్‌లో నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు పశ్చిమలో వైసీపీ గెలుపు పెద్ద కష్టమేం కాదని, ఇక్కడ నుంచే గతంలో రెండుసార్లు కాంగ్రెస్ గెలిచిందని గుర్తు చేశారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలంతా సమష్టి కృషితో వైసీపీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షురాలు షేక్ నూరిఫాతిమా, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలూరి వెంకటరెడ్డి, పలువురు కార్పొరేటర్లు, నాయకులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అంబటి వేదికపై ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, ఏసురత్నం తదితరులు

అలరించిన తాళం భజన

గుంటూరు(తూర్పు), జూన్ 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శనివారం శ్రీ సిద్ధి విఘ్నేశ్వర భజన సమాజం, గోగులమూడి వారి తాళం భజన కార్యక్రమం జరిగింది. తొలుత ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వై.భాస్కరరావు బృందంచే జయ జయ వినాయక, కస్తూరి తిలకం నారాయణం అంటూ పలు వాగ్గేయకార కీర్తనలను తాళం భజన రూపంలో ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ఆలయ కమిటీ సభ్యుడు కన్నెగంటి బుచ్చయ్యచౌదరి సౌజన్య సహకారం అందించారు. వీరికి హార్మోనియంపై శ్రీనివాస్, డోలక్‌పై శ్రీనివాస్‌లు వాయిద్య సహకారం అందించారు.



తాళం భజనను ప్రదర్శిస్తున్న కళాకారులు

తడి, పొడి చెత్తతో సంపద తయారీ

● డీపీవో నాగసాయికుమార్

గుంటూరు(తూర్పు), జూన్ 28 (ఆంధ్రజ్యోతి): తడి, పొడి చెత్తను వేరుగా సేకరిస్తే తద్వారా సంపదను సృష్టించుకోవచ్చని జిల్లా పంచాయతీ అధికారి బి.నాగసాయికుమార్ అన్నారు. రూరల్ మండలం, గోర్లవారిపాలెంలో శనివారం ఆయన పర్యటించి తడి, పొడి చెత్త సేకరణపై గ్రామస్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులు, ఓహెచ్ఎస్ఆర్ వద్ద క్లోరినేషన్, ట్యాంక్ క్లీనింగ్ వంటి పనులను పరిశీలించారు. సంపద తయారీ కేంద్రాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం వెంగళాయపాలెం గ్రామంలో జరుగుతున్న పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమానికి హాజరై సిబ్బందికి ఆయన తగు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, ఫిరంగిపురం, మేడికొండూరు మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భార్యను చంపి ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి మృతి

గుంటూరు, జూన్ 21 (ఆంధ్రజ్యోతి) : భార్యపై అనుమానంతో ఆమెను హత్య చేసి ఆత్మహత్యాయత్నం చేసిన భర్త చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈనెల 21న నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నావారితోట షెరీలదొడ్డి రఘురాంనగర్ నాలుగో లైన్‌లో ఈ ఘటన జరిగిన విషయం విధితమే. నిందితుడు దారబోయిన రాజు భార్య లక్ష్మి గొంతు కోసి ఆ తర్వాత తాను గొంతు కోసుకున్నాడు. ఈ ఘటనలో లక్ష్మి (40) అక్కడికక్కడే మృతి చెందగా రాజు ప్రాణాపాయ స్థితిలో ఆ రోజు నుంచి జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. కన్నావారితోటకు చెందిన దారబోయిన లక్ష్మికి శివ, చిన్నారి అనే ఇరువురు సంతానం ఉన్నారు. చిన్నారి ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా, శివ లిఫ్ట్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. లక్ష్మికి గతంలో వివాహం జరగ్గా భర్త చని పోయాడు. అదేవిధంగా మొదటి భార్య నుంచి రాజు కూడా విడిపోయాడు ఈ క్రమంలో సుమారు 15 నీళ్లగా వీరిద్దరూ కలసి సహజీవనం చేస్తూ భార్యాభర్తలుగా ఉంటున్నారు. రాజు మిర్చి యార్డులో కూలి పనులకు వెళు తుంటాడు. లక్ష్మి ఇళ్లల్లో పాచి పనులకు వెళ్తుంటుంది. అయితే కొంతకాలంగా లక్ష్మి ప్రవర్తనపై రాజు అనుమానంతో వేధింపులకు గురి చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 21న లక్ష్మి గొంతు కోసి, తానూ గొంతుకోసుకున్నాడు. లక్ష్మి అక్కడిక్కడే మృతి చెందగా, అప్పటి నుంచి రాజు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు.

సహజీవనం చేస్తున్న మహిళపై కత్తితో దాడి

సుమారు 20 సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్న మహిళపై ఓ వ్యక్తి గొంతు కోసి చంపే ప్రయత్నం చేశాడు. ఈ ఘటన శనివారం పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు కథనం మేరకు వివరా లు ఇలా ఉన్నాయి. చీరాల పరిధిలోని నందికొండవారిపాలెం గ్రామానికి చెందిన నూకతోటి మోషే భార్య చనిపోవడంతో సుమారు 20 సంవత్స రాల క్రితం రెబ్కో అనే వివాహితతో పరిచయం ఏర్పడింది. దీంతో రెబ్కో భర్తను వదిలేసి మోషేతో గుంటూరు వచ్చింది. అప్పటి నుంచి ఇరువురు గుంటూరులో ఉంటూ సహజీవనం చేస్తున్నారు. మోషేకు మొదటి భార్య తో ఇరువురు కుమార్తెలు ఒక కుమారుడు సంతానం ఉన్నారు. అదేవి ధంగా రెబ్కోకు ఇరువురు కుమారులు ఉన్నారు. వారు గ్రామంలోనే నందికొండవారిపాలెంలో ఉంటున్నారు. కొంతకాలంగా రెబ్కో, మోషే స్వర్ణ భారతినగర్ సమీపంలోని టిడ్కో ఇళ్లలో నివాసం ఉంటున్నారు. కొంతకాలంగా రెబ్కో ప్రవర్తనపై మోషేకు అనుమానం ఉంది. దీంతో వారి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఐదు రోజులుగా రెబ్కో ఇంటి నుంచి వచ్చేసి బయట తల దాచుకుంటుంది. అయితే శనివారం రెబ్కోకు ఫోన్ చేసిన మోషే ఇంటికి వచ్చి నీ లగేజ్ నువ్వు తీసుకోవాలని చెప్పాడు. దీంతో ఆమె లగేజ్ తెచ్చుకునేందుకు వెళుతుండగా ఆమె మెడపై కత్తితో దాడి చేశాడు. దీంతో ఆమె చేతులు అడ్డు పెట్టడంతో చేతులకు గాయాలయ్యాయి. మెడపైన తీవ్ర గాయమైంది. ఆమెను వెంటనే జీజీహెచ్‌కు తరలించగా చికిత్స అందించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు మోషేపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్ కుటుంబాలకు కార్పస్ ఫండ్ అందజేత


గుంటూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన వారి కుటుంబాలకు ఎస్పీ సతీష్‌కుమార్ అదనపు కార్పస్ ఫండ్ నిధి చెక్కులను పోలీస్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ ఏడాది ఏప్రిల్ 17న అనారోగ్యంతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ వీరయ్య సతీమణి సౌజన్య లక్ష్మికి, అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఈ ఏడాది ఏప్రిల్ 21న మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ క్రాంతి కుమార్ సతీమణి ప్రవీణకు పోలీస్ శాఖా తరపున అదనపు కార్పస్ ఫండ్ నిధి ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.లక్ష చొప్పున రూ.2 లక్షలను ఎస్పీ చేతుల మీదుగా జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో అద్దంకి వెంకటేశ్వరరావు అందజేశారు. మరణించిన పోలీస్ కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బాధితులకు ఎస్పీ భరోసా ఇచ్చారు.



పోలీస్ మృతుల కుటుంబ సభ్యులకు చెక్కులు అందిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

అమ్మవారికి ఆషాడ సారె సమర్పణ

గుంటూరు(తూర్పు), జూన్ 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్వీఎన్ కాలనీ శ్రీ పద్మావతి గోదా సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థాన భక్త బృందం ఆధ్వర్యంలో శనివారం అమ్మవారికి ఆషాడ సారె సమర్పించారు. కాలనీ భక్త బృందం నగర వీధులలో కోలాహలంగా ఊరేగింపుగా, కోలాట ప్రదర్శన చేస్తూ ఆలయానికి చేరుకొని అమ్మవారికి సారె సమర్పించారు. అనంతరం భక్తి ప్రపత్తులతో లక్ష్మీ సహస్రనామ పారాయణం గావించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



అమ్మవారికి సారెను సమర్పిస్తున్న మహిళలు

ప్రేమించాలంటూ వివాహితకు బెదిరింపులు

గుంటూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : స్థానిక అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సాకేతపురం ఏరియా కి చెందిన ఓ వివాహితను అదే ప్రాంతానికి చెందిన గుజ్జర్లమూడి ప్రవీణ్ అనే వ్యక్తి ఫోన్ చేసి ప్రేమించమని బెదిరిస్తున్నాడు. ఎక్కడికి వెళితే అక్కడికి వెళుతూ వెంటపడుతూ వేధిస్తున్నాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫార్మసీ విద్యార్థి ఆత్మహత్య

గుంటూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : స్థానిక నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫార్మసీ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని నల్లపాడు పోలీసులు తెలిపారు. విద్యార్థి ఆత్మహత్య గల కారణాలు తెలియాల్సి ఉంది.

మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా లేరు జగన్ రెడ్డీ

● ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ

గుంటూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): జగన్ మాయలకు మరోసారి మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా లేరని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. ఆ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అప్రతిహతంగా దూసుకుపోతున్న కూటమి పాలనను జగన్ జీర్ణించు కోలేకపోతున్నారన్నారు. కూటమి హామీల అమలును ప్రశ్నిస్తూ ప్రజల్లో మొసలి కన్నీరు కార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం వింతల్లోకెల్లా వింత! అని ఆయన ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచిన జగన్‌రెడ్డి, తానే ప్రజోద్ధారకుడినంటూ జనంలోకి రావడం విడ్డూరంగా ఉందన్నారు. 'రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో' అంటూ వైసీపీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లడం సిగ్గుచేటని మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

11 సీట్లకు పరిమితం చేసి జనమే జగన్‌ను భయపెట్టారు

● ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు

గుంటూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): జగన్‌ను చూసి జనం భయపడటం అటుంచితే, జనమే జగన్‌ను 11 సీట్లకు పరిమితం చేసి భయపెట్టారని వైసీపీ నాయకులు తెలుసుకోవాలని ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల మీద కోపాన్ని పెంచుకున్న జగన్ అరాచక శక్తులకు అండగా యాత్రలు చేస్తూ, ప్రజల్ని చంపి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని చూస్తున్నాడన్నారు. 2019కి ముందు జగన్ చెప్పాల్సినన్ని అబద్ధాలు చెప్పి, చేయాల్సినన్ని మోసాలు చేసి అధికారంలోకి వచ్చాడన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు విజ్ఞులని, జగన్ హత్యా రాజకీయాలను ఏపీ ప్రజలు ఇక సహించరని అన్నారు. చంద్రబాబు పాలనలో ప్రజలు సంక్షేమ పథకాలతో సంతోషంగానూ, అభివృద్ధి చూస్తూ ఆనందంగానూ ఉన్నారన్నారు. జగన్ చేసిన నేరాలకు, రాజ్యాంగ విచ్ఛిన్న పరిపాలనకు, రాష్ట్రాన్ని దోచుకున్న దానికి జైలుకెళ్లక తప్పదన్నారు.

పార్టీని కాపాడుకోవడానికే సజ్జల ప్రగల్బాలు

● టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల


గుంటూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మేము అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో అరెస్టులు చేస్తామని బెదిరింపు ధోరణిలో సజ్జల మాట్లాడడం అసమంజసమని, సజ్జల నోరు అదుపులో పెట్టుకోవాలని టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య శనివారం పత్రికా ప్రకటన విడుదల చేసారు. 2014-2019 మధ్య చంద్రబాబు చట్టబద్ధ పాలన చేయడం వల్లే 2019-2024 మధ్య ఏలిన వైసీపీ ప్రభుత్వం ఏమి చేయలేకపోయిందన్నారు. అవినీతి, అరాచక, దోపిడీ, దుర్మార్గ పాలన చేయడం వల్ల ఇవాళ వైసీపీ నాయకులు అందరూ కేసులు ఎదుర్కొంటున్నారనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. సజ్జల ఉడత ఊపులకు తెలుగుదేశం పార్టీ వారెవరూ భయపడేది లేదని తేల్చి చెప్పారు. సకల శాఖల మంత్రిగా అన్ని వ్యవస్థలను నాశనం చేసిన సజ్జలకు చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం

గుంటూరు సిటీ, జూన్ 28(ఆంధ్రజ్యోతి) : సర్వైకల్ క్యాన్సర్ నివారణలో ఎంపీవీ వ్యాక్సినేషన్ ఆవశ్యకతను వివరిస్తూ గేమ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. గుంటూరులోని కేంబ్రిడ్జ్ జూనియర్ కాలేజ్‌లో మెడికల్ కాలేజ్ విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గేమ్స్ ఆర్గనైజేషన్ గుంటూరు మెడికల్ కాలేజ్ ప్రెసిడెంట్ బండ్ల మణి సాయికుమార్ మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించి ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. క్యాన్సర్ లక్షణాలు ముందుగా గుర్తిస్తే దాన్ని తగ్గించటం సాధ్యం అవుతుందని అన్నారు. మహిళల్లో ఈ విషయంపై ఎక్కువ అవగాహన అవసరం అని తెలిపారు.



అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న బండ్ల మణి సాయికుమార్




సత్తెనపల్లిలో గృహాల కొలతలు వేస్తున్న మునిసిపల్ సిబ్బంది

పక్కాగా.. ఆస్తి పన్ను మదింపు

● ఆదాయం పెంచుకునే పనిలో పురపాలిక ● అక్రమాలకు చెక్ పట్టే పనిలో నిర్మాణాల సర్వే ● సత్తెనపల్లిలో వేగంగా కొనసాగుతున్న ప్రక్రియ

సత్తెనపల్లి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘంలో పలువురు నిర్మాణ విస్తీర్ణం తక్కువ చూపి, ఆస్తి పన్ను తక్కువగా చెల్లిస్తున్నారు. పలు చోట్ల మూడంతస్తుల భవనాలకు ఒక అంతస్తుకు మాత్రమే పన్ను విధించేలా గత ఐదేళ్లలో జరిగింది. దీంతో పురపాలక సంఘ ఆదాయానికి గండిపడింది. వీటన్నింటినీ గుర్తించిన కూటమి ప్రభుత్వం ఆస్తి పన్ను మదింపును పక్కాగా చేపట్టాలని నిర్ణయించింది. పురపాలక సంఘంలో 15 శాతం రాబడి పెంచేలా దృష్టి సారించింది. పురపాలక సంఘంలో మొత్తం 16,300 అసెస్‌మెంట్లు ఉన్నాయి. 2019 నుంచి ఆస్తి పన్ను మదింపులో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రతి ఇంటిని పరిశీలించి కొలతలు వేసి.. అదనపు అంతస్తులు ఉంటే పరిగణలోకి తీసుకొని ఆస్తి పన్నును పక్కాగా మదింపు చేయాలని మార్గదర్శకాలు జారీ చేసింది. పురపాలక సంఘంలో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో పలుకుబడి ఉన్న వారి భవనాలకు నామ మాత్రంగా ఆస్తి పన్ను విధించారు. మరి కొన్ని గృహాలకు కొలతలు తగ్గించి పన్ను వేశారు. వాణిజ్య భవనాలను నివాస గృహాలుగా చూపి పన్నులు వేసి అక్రమాలకు పాల్పడ్డారు. వీటన్నింటినీ గుర్తించిన ప్రభుత్వం ఈ సర్వే చేపట్టింది. ఫలితంగా పురపాలక ఆదాయం పెరగనుంది.

మార్గదర్శకాలు ఇలా...

ఇళ్లు, వాణిజ్య భవనాల యజమానులు పన్ను చెల్లిస్తున్నారా? నిర్మాణ విస్తీర్ణం మేరకు సిబ్బంది పన్ను విధించారా? అదనపు అంతస్తులకు పన్ను వేశారా? తదితరాలను పురపాలక అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నారు. ఈ నెలాఖరుకు సర్వే పూర్తి చేసి, లోటు పాట్లను సవరించి.. ఆదాయం పెంచుకొనేలా చర్యలు చేపట్టాల్సి ఉంది.

అడుగడుగునా అక్రమాలే..

పట్టణంలో 31వ వార్డులు ఉండగా 65 వేల మంది వరకు జనాభా ఉన్నారు. 16,300 అసెస్‌మెంట్‌లు ఉన్నాయి. ఆస్తి పన్ను ముదింపు సర్వే పూర్తయితే పురపాలక సంఘానికి రూ.2 కోట్లకు పైగా ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయి. పట్టణంలో ఆస్తి పన్ను నమోదు కాని, పన్ను తక్కువగా నమోదైన గృహాలు, గృహ నిర్మాణం కోసం అనుమతులు తీసుకొని కమర్షియల్‌గా నిర్వహిస్తున్న దుకాణాలను, కొత్తగా పై అంతస్తు నిర్మించిన భవనాలను సర్వేలో గుర్తిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ ఆనంద్ కుమార్ తెలిపారు.

కౌలుకు రెక్కలు

(5వ పేజీ తరువాయి)

ఉండవచ్చని వ్యవసాయశాఖ కూడా అంచనా వేసింది.

మిర్చికి రూ.20 వేల లోపే.. పత్తి అంతంతే..

మిరప సాగు చేసే పొలాలకు కౌలు గత ఏడాది కంటే ఎకరాకు రూ.10 నుంచి 12 వేల వరకు తగ్గింది. గత ఏడాది మిరప సాగు చేసిన రైతులు ధర లేక నష్టపోయారు. దీంతో మిర్చి భూములకు ఎకరాకు రూ.18 వేల నుంచి రూ.20 వేల లోపే కౌలు ఉందని రైతులు చెబుతున్నారు. ఇక పత్తి సాగు చేసే పొలాలకు కౌలు అంతంతమాత్రంగానే ఉంది. అధిక వర్షాలు, గులాబి పురుగు, వైరస్ తెగుళ్లతో దిగుబడులు తగ్గి మూడేళ్లుగా పత్తి సాగు చేసిన రైతులు దారుణంగా నష్టపోయారు. ఈ పరిస్థితుల్లో పత్తి, మిరప సాగుకు ఆసక్తి చూపకపోవడంతో కౌలు తగ్గిందని రైతులు చెప్తున్నారు. మిర్చి, పత్తి భూముల్లో ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు. పొగాకు సాగుకు క్రాప్ హాలిడే ప్రకటించారు. ఈ ప్రభావం మెట్ట భూములపై పడింది.

సకాలంలో కౌలు కార్డులు అందేనా?

ఈ ఏడాది కౌలు రైతుల సంఖ్య పెరగనున్నది. వారికి గుర్తింపు కార్డులు అందించే ప్రక్రియ నామమాత్రంగా ఉంది. 66 వేల మంది కౌలు కార్డులు పంపిణీ లక్ష్యం అని వ్యవసాయ శాఖ ప్రకటించినా ఆ స్థాయిలో క్షేత్రస్థాయిలో అధికారులు స్పందించడంలేదన్న విమర్శలున్నాయి. పొలాలను కౌలుకు తీసుకున్న రైతులు పెట్టుబడులకు రుణాల కోసం ఎదురుచూస్తున్నారు.

ఆటోనగర్.. అడియాసేనా?

(5వ పేజీ తరువాయి)

ఐదు ఎకరాల్లో ఆటోనగర్‌ను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత వైసీపీ హయాంలో ఇక్కడ వైసీపీ అనుచరులకు స్థలాలు కేటాయించడం, అర్హుల పేర్లను తొలగించడంతో గందరగోళ పరిస్థితి ఎదురైంది. అయినా ఇక్కడ ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు. దీంతో పట్టణంలోని ప్రధాన రహదారుల మార్జిన్లే మెకానిక్ షెడ్లుగా మారాయి.

● **పొన్నూరు టౌన్:** పొన్నూరులో 270 మెకానిక్ షెడ్లు ఉండగా సుమారు 700 కుటుంబాలు ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. మెకానిక్ షెడ్లు ఆటోనగర్‌లో ఏర్పాటు చేసి, ఆ ప్రాంతానికి మార్చాలని పలుమార్లు ప్రయత్నాలు జరిగినా ఏదో ఒక ఆటంకం ఏర్పడుతూనే ఉంది. ప్రభుత్వ భూమి లభ్యత లేకపోవడం ఆటోనగర్ ఏర్పాటుకు ప్రధాన అవరోధంగా మారింది.


పొన్నూరు : రోడ్డు మార్జిన్లో వాహనాలు నిలిపి రిపేర్లు

● **రేపలె:** పట్టణంలో పదేళ్ల క్రితం ఆటోనగర్ డిమాండ్ తెరపైకి వచ్చింది. అయితే ఇప్పటికీ దాని ఏర్పాటు జరగలేదు. మెకానిక్‌లు, వెల్డర్లు 2 వేల మంది జీవనం కొనసాగిస్తున్నారు. అప్పట్లో 25 వరకు ఉన్న పరిశ్రమలు ఇప్పుడు 300కు పైగా చేరాయి. 1998 -99 ప్రాంతాల్లో నవభారత్ ఆటో నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పేరిట సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. పెనుమూడి ప్రాంతంలో దేవదాయ శాఖకు చెందిన పదెకరాలను సేకరించారు. ప్రభుత్వాలు మారుతున్నా ఆటో నగర్ ఏర్పాటుకు ఎటువంటి ప్రయత్నాలు జరగ లేదు. ప్రతిసారి నవభారత్ ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవిస్తున్నా ఫలితం లేకుండా పోతోంది.


రేపల్లె : పండ్లమార్కెట్ సమీపంలో రోడ్డుపైనే వాహనాలకు మరమ్మతులు

నిష్ఫలం.. సుజలం

● వైసీపీ నిర్లక్ష్యానికి నిలువుటద్దం ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్ ● ఆరేళ్లుగా అసంపూర్తిగా భవనం ● 29 గ్రామాలకు శుద్ధ జలాల ప్రణాళిక


ఎన్టీఆర్ సవ్రంతి మంచి నీటి పథకం నిర్మాణం

పొన్నూరుటౌన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలకుల నిర్లక్ష్యానికి ఎన్టీఆర్ సుజల మదర్ ప్లాంట్ నిదర్శనంగా నిలుస్తోంది. పొన్నూరు మండలంలో 29 గ్రామాలకు శుద్ధ జలాలను అందించేందుకు పచ్చల తాటిపర్రు గ్రామంలో ఎన్టీఆర్ సుజల మదర్ ప్లాంట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 2018లో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ సుమారు రూ.4 కోట్ల వ్యయంతో ఈ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు సాధించి, నిర్మాణాలు ప్రారంభించారు. పొన్నూరు మండలంలో అత్యధిక గ్రామాల్లో భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నప్పటికి కాల క్రమేణ అవి ఉప్పు నీరుగా మారిపోయాయి. వేసవిలో తాగు నీటి ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజు ఒక్కో కుటుంబం రెండు 20 లీటర్ల క్యాన్లను వాటర్ ప్లాంట్‌ల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఈ లెక్కన ఒక్కో కుటుంబం సగటున నెలకు 60 క్యాన్లు.. 1,200 లీటర్ల నీటికి రూ.1,200కు తాగునీటికి ఖర్చు చేస్తోంది.

తాగు నీటి సమస్య పరిష్కారానికి ప్రణాళిక

ప్రజల తాగునీటి కష్టాలను తెలుసుకున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్.. ఎన్టీఆర్ సుజల మదర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి చౌక ధరకు తాగు నీరు అందించి సమస్యలకు చెక్ పెట్టాలని భావించారు. కొమ్మమూరు కెనాల్ ద్వారా పొన్నూరు చానల్‌లో ప్రవహించే నీటిని పచ్చల తాటిపర్రు గ్రామం వద్ద చెరువులో నిల్వ చేసి, అక్కడ నిర్మించే మదర్ ప్లాంట్‌లో నీటిని శుద్ధి చేసేలా పథకం నిర్మాణం చేపట్టారు. అందు కోసం పంప్ హౌస్ నిర్మాణం, సంపు, వాటర్ ఫిల్టర్‌లు, యంత్రాలు ఏర్పాటు చేసే షెడ్‌లను సైతం నిర్మించారు. శుద్ధి చేసిన నీటిని చిన్న చిన్న ట్యాంకర్‌ల ద్వారా 20లీటర్ల నీటిని రూ.2కే అందించేలా ప్రణాళిక రూపొందించారు.


ప్లాంట్‌లో మద్యం సీసాలు, పేక ముక్కలు

వైసీపీ పాలనలో నిర్లక్ష్యం..

పథకం దాదాపు 60 శాతం పూర్తయిన దశలో 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఈ పథకానికి గ్రహణం పట్టింది. వైసీపీ పాలకులు ఈ ప్లాంట్ నిర్మాణ పనులను పూర్తిగా నిలిపి వేయించడంతో ఆరేళ్లకు పైగా అసంపూర్తిగా మిగిలిపోయింది. అంతే కాకుండా ప్లాంట్‌లో ఏర్పాటు చేసిన మోటార్లు యంత్ర పరికరాలు కూడా నేడు కనిపించడం లేదు. ప్లాంట్ చుట్టూ పిచ్చి చెట్లు మొలచి అసాంఘిక శక్తులకు అడ్డాగా మారింది. ఆకతాయిలు ఈ ఖాళీ ప్లాంట్ వద్ద మద్యం సేవిస్తూ, జూదాలు నిర్వహిస్తున్నారు. దీంతో కోట్లాది రూపాయల ప్రజా ధనం నిరుపయోగంగా మారడమే కాకుండా.. ప్రజల తాగు నీటి కష్టాలు పెరిగిపోతున్నాయి. ప్రస్తుత పాలకులు ఈ పథకం పూర్తి చేస్తే 29 గ్రామాల తాగునీటి అవసరాలు తీరుతాయని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేటితో ముగియనున్న..

ఏఐ ఫర్ ఆంధ్ర పోలీస్ హ్యాకథాన్


హ్యాకథాన్‌లో పాల్గొన్న సాంకేతిక నిపుణులు

● హాజరు కానున్న హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

● 36 గంటలు సాగిన సాంకేతిక అన్వేషణ

గుంటూరు (విద్య) జూన్ 28 (ఆంధ్రజ్యోతి): నేర పరిశోధనలో కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్)ను ఉపయోగించి మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పోలీస్ విభాగం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఏఐ ఫర్ ఆంధ్ర పోలీస్ హ్యాకథాన్ నేటితో ముగియనుంది. దాదాపు 36 గంటల పాటు నిర్విరామంగా సాగిన సాంకేతిక అన్వేషణలో భారీ సంఖ్యలో ఏఐ నిపుణులు ప్రతినిధులు పాల్గొన్నారు. గుంటూరు సమీపంలోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన తొలిరోజు కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఏఐ నిపుణులతో ముఖాముఖి మాట్లాడి.. ప్రజా రక్షణ కోసం అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హ్యాకథాన్ కార్యక్రమానికి 160 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏజెంట్స్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 60 మందిని ఎంపిక చేసి హ్యాకథాన్ పోటీల్లో పాల్గొనే అవకాశం పోలీసు శాఖ కల్పించింది. ఏఐ సాంకేతిక నిపుణులు గ్రూపులుగా ఏర్పడి.. పోలీస్ శాఖ ఇచ్చిన లక్ష్యాలను, సమస్యలను సాంకేతిక నైపుణ్యంతో పరిష్కరించేందుకు కృషి చేశారు. నేర పరిశోధన, నిందితుల గుర్తింపు, ఆధారాలు సేకరణ, డిజిటల్ మోసాలను అరికట్టడమే లక్ష్యంగా ఏఐ నిపుణులు అన్వేషణ సాగించారు. చివరి రోజు సమస్యలకు పరిష్కారం కనిపెట్టిన సాంకేతిక నిపుణులకు బహుమతుల ప్రదానంతో పాటు.. వారు అందించిన నైపుణ్యాలను నేర పరిశోధనలకు వినియోగించేలా పోలీస్ విభాగం కార్యాచరణ సిద్ధం చేయనుంది. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం అయితే దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఇటువంటి సాంకేతిక నైపుణ్యాలను వినియోగించుకొని ప్రజలకు మెరుగైన రక్షణ, భద్రత కల్పించే అవకాశం ఉంటుందని పోలీసుశాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఆదివారం ముగింపు వేడుకలను అట్టహాసంగా నిర్వహించనున్నారు. హ్యాకథాన్ నిర్వహణ ఏర్పాట్లను ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ నార్నె శ్రీనివాసరావు, ఇన్నోవేషన్ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎంవీపీ చంద్రశేఖరరావు తదితరులు పర్యవేక్షించారు.

డీసీసీబీకి త్వరలో...

నూతన సీఈవో!

● ప్రతిపాదించిన చైర్మన్ మక్కెన

● అధికారులూ సమయపాలన పాటించాలంటూ సర్క్యులర్

గుంటూరు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ నూతన సీఈవో కోసం బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ మేరకు ఇటీవల విజయవాడ కేంద్రంగా జరిగిన ఆప్కాబ్ రాష్ట్ర స్థాయి సమావేశంలో చైర్మన్‌కు, ఉన్నతాధికారులకు కూడా కొత్త సీఈవో కోసం ప్రతిపాదించినట్లు తెలిసింది. ప్రస్తుతం సీఈవోగా వ్యవహరిస్తున్న కృష్ణవేణి పదవీ కాలం పొడిగింపునకు ఆయన విముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. సీఈవోగా వ్యవహరించేందుకు గుంటూరు డీసీసీబీలో అర్హులైన ఏజీఎంలు ఉన్నప్పటికీ ఆయన ఇక్కడ ఎవరికీ అవకాశం కల్పించేందుకు ఆసక్తిగా లేరని తెలిసింది. కొత్తగా వారినే సీఈవోగా నియమించి, బదిలీపై పంపించాలని కోరినట్లు సమాచారం. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో డీసీసీబీలో రూ.కోట్లల్లో అవకతవకలు జరగడంతో పాటు అక్రమ రుణాలు వ్యవహారం రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చైర్మన్‌గా మక్కెన మల్లికార్జునరావు బాధ్యతలు తీసుకున్నాక కార్యాలయంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కార్యాలయ జమ, ఖర్చులతో పాటు ఉద్యోగులు, అధికారులు హాజరుపై కూడా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఉద్యోగులతో పాటు అధికారులూ సమయపాలన పాటించాలని ఆదేశిస్తూ ప్రత్యేక సర్క్యులర్ జారీ చేశారు. లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఖర్చులను కూడా సాధ్యమైనంత మేరా తగ్గించుకోవాలని కోరారు. బ్యాంకు బ్రాంచీలలో ఆకస్మిక తనిఖీలు కూడా చేస్తామని అధికారులకు తెలిపారు.



సీటీ శాఖలో బదిలీలకు రంగం సిద్ధం

● జాబితా సిద్ధం చేసిన అధికారులు ● జూలై 4 వరకు గడువు పొడిగింపు

గుంటూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధమైంది. నిషేధిత గడువు సమీపిస్తుండటంతో అధికారులు గుంటూరు జోన్ పరిధిలోని గుంటూరు-1, గుంటూరు-2, నెల్లూరు డివిజన్‌ల ఉద్యోగుల బదిలీలకు పెద్ద ఎత్తున కసరత్తు చేశారు. గుంటూరు నోడల్ జేసీ శ్రీలక్ష్మి నేతృత్వంలో గుంటూరు-2 జాయింట్ కమిషనర్ గీతామాధురి, నెల్లూరు జేసీ రవీంద్రనాథ్‌రెడ్డి కమిటీగా ఏర్పడి ఉద్యోగుల బదిలీల జాబితాను సిద్ధం చేసినట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా బదిలీల కసరత్తు పూర్తి స్థాయిలో జరగలేదన్న కారణంతో బదిలీల గడువును జూలై 4 వరకు పొడిగిస్తూ శనివారం రాత్రి ఆ శాఖ ఉన్నతాధి కారులు ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు జోన్ పరిధిలో నాలుగు డీసీటీవో పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెబుతున్నారు. అలానే 11 జీఎస్‌టీవో పోస్టులకు సంబంధించి పదోన్నతులు కల్పించాల్సి ఉందని, బదిలీలపై ఆర్‌వో కార్యాలయాల నుంచి, ఇతర డివిజన్‌ల నుంచి అర్హులైన జీఎస్‌టీవోలు రావాల్సి ఉండగా, మరో ఐదుగురికి పదోన్నతి కల్పించాల్సి ఉంటుందని చెబుతున్నారు. వీటిపై పలువురు ఉద్యోగులు ఆశలు పెట్టుకున్నారు.


వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం

రీజినల్ కార్యాలయాల పేరుతో దూరంగా..

గత వైసీపీ ప్రభుత్వంలో సంస్కరణల పేరుతో వాణిజ్య పన్నుల శాఖలో రీజినల్ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. అయితే రాష్ట్రంలో నాలుగు జోన్‌లుండగా మూడు జోన్‌లు మాత్రమే ఏర్పాటు చేయడంతో ఉద్యోగుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఫలితంగా అనేక మంది ఉద్యోగులు విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ కేంద్రాలుగా ఏర్పాటు చేసిన కార్యాలయాలకు గుంటూరు జోన్ పరిధిలోని ఉద్యోగులు బదిలీలపై వెళ్లాల్సి వచ్చింది. తాజా బదిలీల్లోనైనా ఆర్‌వో కార్యాలయాలకు వెళ్లిన ఉద్యోగులు తిరిగి సొంత డివిజన్‌లకు రావచ్చన్న ఆశల్లో ఉన్నారు. బదిలీల్లో తాము కోరుకున్న స్థానాలకు వచ్చేందుకు ఉద్యోగులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.


నగరంలో పంట కాల్వల్లో పూడిక తీత

మరమ్మతులు ముమ్మరం

రూ.4 కోట్లతో డ్రెయిన్‌లు, కాల్వల పనులు

చివరి భూములకూ సాగునీరు అందిస్తాం

కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు

రేపల్లె, జూన్ 28(ఆంధ్రజ్యోతి): తీర ప్రాంతంలో ఖరీఫ్ సీజన్‌కు చివరి భూముల వరకు సాగు నీరు అందించేందుకు కాల్వలు, డ్రెయిన్‌ల మరమ్మతులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో ఎక్కడికక్కడ డ్రెయిన్‌లు, పంట కాల్వలు, సైడ్ చానల్స్ పూడుకుపోయి.. విపరీతంగా గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. దీంతో ఆయకట్టు చివరి భూముల వరకు సాగు నీరు అందించే పరిస్థితి లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం కాల్వలు, డ్రెయిన్ల మరమ్మతుల కోసం రూ.4 కోట్లు నిధులు మంజూరు చేసింది. నీటి సంఘాల ఆధ్వర్యంలో రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లోని కాల్వల పూడికతీత పనులు జోరుగా కొనసాగుతున్నాయి. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సాగునీటి కాల్వల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించారు. నిధులు మంజూరు చేయించడంతో పాటు ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అధికారులతో సమీక్షిస్తూ వేగవంతం చేస్తున్నారు. ఈ ఏడాది నియోజకవర్గంలోని 1.20 లక్షల ఎకరాలకు పూర్తిస్థాయిలో సాగు నీరు అందించేందుకు ప్రయత్నిస్తున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు ఎప్పటికప్పుడు పనులను పరిశీలిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ నాటికి పూర్తిస్థాయిలో కాల్వల అభివృద్ధి పనులు పూర్తి చేసి, రైతులకు సమృద్ధిగా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.


కోతకు గురైన మెయిన్ కెనాల్ కట్టను ఇసుక బస్తాలతో బలపరుస్తున్న సిబ్బంది

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ఏడాదికి నాలుగు సార్లు లోక్ అదాలత్

తెనాలి అర్బన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): సత్వర న్యాయం కోసం ఏడాదికి నాలుగు సార్లు లోక్ అదాలత్‌లు జరుగుతాయని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.శ్రీనివాసులు తెలిపారు. శనివారం సాయంత్రం కోర్టు ప్రాంగణంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ, జూలై 5న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సివిల్, చెక్‌బౌన్స్, ఆస్తి తగదాలు తదితర అంశాలలో రాజీ పడే వారికి కేసులు పరిష్కరిస్తామన్నారు. సివిల్ కేసుల్లో రాజీపడితే కోర్టుకు చెల్లించిన ఫీజులు కూడా వెనక్కి ఇస్తారని చెప్పారు. సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జి ఎ.పవన్‌కుమార్, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.వివేక్‌వర్ధన్, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



లోక్ అదాలత్ వివరాలు ప్రకటిస్తున్న న్యాయమూర్తులు

రహదారులు ఆక్రమిస్తే కఠిన చర్యలు

పొన్నూరుటౌన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): రహదారులు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు హెచ్చరించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు వెంట శనివారం కమిషనర్ విస్తృత పర్యటన చేశారు. పట్టణంలో పలు కూడళ్లు, రహదారులు వెంట రహదారులు పైకి వచ్చి మురుగు కాలువలు, రహదారులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని తనిఖీ చేసి హెచ్చరికలు జారీ చేశారు. తక్షణమే ఆక్రమణలు తొలగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

భూ యజమానులు కౌలు రైతులకు సహకరించాలి

పొన్నూరుటౌన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కౌలు రైతులు రుణ అర్హత కార్డులు పొందేందుకు భూ యజమానులు సహకారం అందించాలని తహసీల్దార్ జియావుల్ హక్ కోరారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అయితే కౌలు రైతులకు భూమి వివరాలు అందిస్తే ఇబ్బందులు తలెత్తుతాయని రైతులు అపోహ చెంది వివరాలు అందించేందుకు ముందుకు రావడం లేదన్నారు. వీఆర్వోలు అగ్రికల్చరల్ అసిస్టెంట్‌లు గ్రామాలలో పర్యటించి భూ యజమానులకు అపోహల పై సందేశాలను నివృత్తి చేయాలని తహసీల్దార్ ఆదేశించారు.

30న చేబ్రోలులో జాబ్ మేళా

పొన్నూరుటౌన్(చేబ్రోలు), జూన్ 28: ఆ నెల 30న చేబ్రోలు డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీదేవి శనివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం, సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని చేబ్రోలు డిగ్రీ కళాశాలు, స్కిల్ హబ్‌లో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పది, ఇంటర్, డిప్లమో, ఐటీఐ, డిగ్రీ, ఆ పై విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ జాబ్‌మేళాలో పాల్గొనాల్సిందిగా సూచించారు. ఇతర వివరాల కోసం 96665 45975 నంబరుకు సంప్రదించాల్సిందిగా ప్రిన్సిప్ శ్రీదేవి తెలిపారు.

5న జాతీయ లోక్ అదాలత్

పొన్నూరుటౌన్, జూన్ 28: స్థానిక సివిల్ కోర్టులో జూలై 5న నిర్వహించే జాతీయలోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, మెజిస్ట్రేట్ జి.రుక్మిణి శనివారం పేర్కొన్నారు. పొన్నూరు కోర్టు పరిధిలోని కక్షిదారులు రాజీ పడదగిన కేసులను ఈ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

9న సమ్మెను జయప్రదం చేయండి



తహసీల్దారు కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

పెదకాకాని, జూన్ 28(ఆంధ్రజ్యోతి): కార్మికుల న్యాయమైన హక్కుల కోసం జూలై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ పిలుపునిచ్చారు. పెదకాకాని మండలం శనివారం రెవెన్యూ గ్రామ సహాయకుల వీఆర్ఏ మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దారు ప్రసాద్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి శివాజీ మాట్లాడుతూ వీఆర్ఏలకు టైంస్కేల్ జీతంలో చెల్లించాలని, డీఏని జీతంలో కలపాలన్నారు. అక్రమ డ్యూటీలు నిలిపివేసి రీ సర్వేలకు టీఏ డీఏ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏ, అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ డ్రైవర్, కంప్యూటర్ ఆపరేటర్, ఖాళీ పోస్టులలో అరు లైన వీఆర్ఏలను నియమించాలని కోరారు. నాయకులు రాజా రమేష్, గ్రామ రెవెన్యూ సహాయకుల వీఆర్ఏ మండల కార్యదర్శి బి.సురేష్, జి.నాగమల్లేశ్వరి, కె.నాగలక్ష్మి పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న కంపెనీల ప్రతినిధులు

ఐటీఐలో జాబ్ మేళా...

● 112 మందికి ఉద్యోగాలు

తెనాలి అర్బన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : తెనాలి ఐటీఐలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాలో 112 మంది అభ్యర్థులు ఉద్యోగాలు పొందారు. నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. 12 కంపెనీల ప్రతినిధులు మేళాలో రిజిస్టర్ చేసుకున్న 279 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూలు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రసన్నకుమార్, ప్రిన్సిపల్ ఆర్.చినవెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ శ్యాంసుందర్, ట్రైనింగ్ ఆఫీసర్ రామారావు, అమలకుమారి, శ్రీదేవి, ఈశ్వరరావు పర్యవేక్షించారు.

హెల్త్ సెంటర్లలో వైద్యుల కొరత

● తెనాలి పట్టణంలో ఆరు సెంటర్లు ఇద్దరే వైద్యులు
● కొందరు ఉన్నత చదువులకు వెళ్లడంతో ఖాళీలు
● నెట్టుకొస్తున్న ఇన్‌చార్జిలు, ఫార్మసిస్టులు



అంగలకుదురు శివారులో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్

తెనాలి రూరల్, జూన్28 (ఆంధ్రజ్యోతి): ప్రజల చెంతకే వైద్యం చేరవచేయాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కింద హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసింది. దీని ద్వారా అనారోగ్యసమస్యలతో ఉన్న వారు వారి ప్రాంతంలోనే తక్షణ వైద్యం పూర్తి ఉచితంగా పొందటంతోపాటు మందులు కూడా తీసుకోవచ్చు. గర్భం దాల్చిన నాటి నుండి డెలివరీ అయ్యేంత వరకూ కూడా ఈ హెల్త్ సెంటర్లలోనే గర్భిణులకు వైద్య సేవలందిస్తుంటారు. అంతేకాకుండా నార్మల్ డెలివరీ అయ్యేలా కూడా వీరే బాధ్యత తీసుకుంటారు. బిడ్డకు జన్మనిచ్చిన తరువాత కూడా వీరి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక దృష్టిపెడతారు. ఇవే కాకుండా బీపీ, షుగర్, సీజనల్ వ్యాధులకు సైతం ఇక్కడే ఏర్పాటు చేసిన ల్యాబ్‌ల ద్వారా రక్త, యూరిన్ పరీక్షలు వంటివి చేసి వ్యాధిని బట్టి వైద్యం అందించేలా వెసులుబాటు కూడా కల్పించారు. ఇందులో ఎంబీబీఎస్ పూర్తి చేసిన వైద్యులను నియమించడంతో పాటు స్టాఫ్‌గా నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, మందులు ఇచ్చేలా ఫార్మసిస్టులను కూడా ఏర్పాటు చేశారు. పట్టణంలో మొత్తం ఆరు సెంటర్లు ఉండగా రూరల్ గ్రామాల్లో రెండు సెంటర్లు ఉన్నాయి. పట్టణంలోని పలు సెంటర్లలో డాక్టర్ల కొరత ఏర్పడింది. ఇందుకు గానూ కొందరు వైద్యులు ఉన్నత చదువుల నిమిత్తం ఉద్యోగాన్ని విడిచిపెట్టగా.. మరి కొందరు వివిధ కారణాలతో రావడం లేదు. రోగులకు వైద్య సేవలందడంలో జాప్యం జరుగుతోంది. ఉన్న ఆరు సెంటర్లలో రెండు సెంటర్లకు మాత్రమే వైద్యులు ఉన్నారు. మిగిలిన వాటికి అత్యవసరమైతే వేరే ప్రాంతం నుండి ఇన్‌చార్జిలుగా వైద్యులు వచ్చి వైద్య సేవలందించే పరిస్థితి పట్టణంలోని పలు హెల్త్ సెంటర్లలో నెలకొంది. నిత్యం ఓపీ ఎక్కువగా ఉండే పట్టణ హెల్త్ సెంటర్లకు వచ్చే రోగులకు ఫార్మసిస్టులు వ్యాధి వివరాలు ఆలకించి లక్షణాలను తగ్గించేందుకు మందులు అందించి పంపుతున్నారన్న ఆరోపణలు పలువురి నుంచి వినిపిస్తున్నాయి. వీటన్నింటిపై అధికారులు దృష్టిపెట్టి పేదలకు నాణ్యమైన వైద్యం సకాలంలో అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.



తెనాలిలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన హెల్త్ సెంటర్



అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న సీఐ రమేష్‌బాబు తదితరులు

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

● సీఐ రమేష్‌బాబు

తెనాలి మారీసుపేట , జూన్28 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని త్రీటౌన్ సీఐ ఎస్.రమేష్‌బాబు అన్నారు. శనివారం స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. తెలియని నెంబర్ల నుండి వచ్చే మెసేజ్‌లకు వాట్సప్ లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

కళాశాల మురుగు నుంచి పంట భూములు కాపాడాలి



డీపీవోకు వినతి పత్రం అందజేస్తున్న నారాకోడూరు రైతులు

పొన్నూరుటౌన్, జూన్ 28(ఆంధ్రజ్యోతి): సెయింట్ మేరీస్ కళాశాల మురుగు నుంచి పంట భూములను కాపాడాలని నారా కోడూరు రైతులు జిల్లా పంచాయతీ అధికారి నాగసాయికుమార్‌ను కలసి వినతి శనివారం ఫిర్యాదు చేశారు. నారాకోడూరు గ్రామంలో సెయింట్ మేరీస్ కళాశాల నుంచి వచ్చే మురుగు నీరు, వ్యర్థాలను నిర్వాహకులు రైతులు నడిచే డొంక దారిలోకి, పంట పొలాలలోకి వదలి వేస్తున్నారని తెలిపారు. పంట పొలాలు దెబ్బతిని పంట సాగుకు పనికి రాకుండా పోతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏప్రిల్‌లో కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడంతో సమస్య పరిష్కరించడానికి గడువు ఇచ్చినట్లు తెలిపారు. కళాశాల నిర్వాహకులు తమపై అక్రమ కేసులు బనాయించి భయపెట్టి దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు.

ఆశాజనకంగా కూరగాయల ధరలు

● సాగుపై మరింత శ్రద్ధ చూపుతున్న రైతులు

కొల్లిపర, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వైపరీత్యాలు కారణంగా కూరగాయల తోటలు దెబ్బతిన్నాయి. దీంతో కూరగాయల ధరలు మార్కెట్‌లో రోజు, రోజుకు పెరుగుతున్నాయి. మధ్యతరగతి ప్రజలు కూరగాయలను కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. కూరగాయల రేట్లు కిలో 45 రూపాయలు తగ్గకుండా మార్కెట్‌లో ఉండటంతో వాటిని కొనుగోలు చేయాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో రైతులు తక్కువ రోజుల్లో పంట దశకు వచ్చే వంగ, బెండ, గోరిచిక్కుడు, దోస, పొట్ల, బీర, కాకర పంటలను సాగు చేయటానికి ఆసక్తి చూపుతున్నారు. కూరగాయల సాగు లాభసాటిగా ఉంటుందని ఆశతో రైతులు వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. వర్షాలు పడటంతో పాటు వాతావరణం కూడ అనుకూలించడంతో కూరగాయల పంటలు ఏపుగా పెరుగుతున్నాయి. చీడపీడలు ఆశించకుండా ఉద్యానవన శాఖాధికారుల సూచనలు, సలహా మేరకు రైతులు ముందు జాగ్రత్త చర్యగా పురుగు మందులను పిచికారీ చేస్తున్నారు. అదే విధంగా ఆకుకూరలకు ధరలు బాగుండటంతో రైతులు ఆపంటలపై మరింత శ్రద్ధ కనపరుస్తున్నారు. మండలంలో దావులూరిపాలెం, హనుమాన్‌పాలెం, మున్నంగి, అన్నవరం, అన్నవరం గౌడపాలెం, తూములూరు, వల్లభాపురం, పిడపర్తిపాలెం గ్రామాలకు చెందిన రైతులు తక్కువ కాలంలో చేతికి వచ్చే ఆకుకూరలైన గోంగూర, తోటకూర, పాలకూర, చుక్కకూర రకాలను సాగు చేయటానికి సిద్దపడుతున్నారు.



కళకళలాడుతున్న కాకరసాగు



ఏపుగా పెరుగుతున్న గోరుచిక్కుడు



కొల్లిపర సమీపంలో సాగులో ఉన్న బీర తోట



కళకళలాడుతున్న బెండ

అప్పు చెల్లించమన్నందుకు దాడి

తెనాలి మారీసుపేట, జూన్28 (ఆంధ్రజ్యోతి): అత్యవసరమంటే అప్పు ఇచ్చిన వ్యక్తిపై తిరిగి చెల్లించమన్నందుకు దాడి జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు స్థానిక ఈటీ కాలనీకి చెందిన బోయపాటి శివాజీ.. ఎం.పవన్ కుమార్‌కు రూ. 10 లక్షలు అప్పుగా ఇచ్చారు. అప్పు చెల్లించమని శివాజీ కోరడంతో.. పవన్‌ను అతనిపై దాడి చేశాడు. దీంతో శనివారం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆర్‌టీసీ బస్సు

కొల్లిపర, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : దావులూరు అడ్డరోడ్డు సెంటర్‌లో శనివారం రాత్రి ఆర్‌టీసీ బస్సు రోడ్డు ప్రక్కన అగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్ఐ కోటేశ్వరరావు వివరాలు ప్రకారం తెనాలి నుంచి కొల్లిపరకు వస్తున్న ఆర్‌టీసీ బస్సు దావులూరు అడ్డరోడ్డు సెంటర్‌లో టర్నింగ్ తిరిగేటప్పుడు రోడ్డు పక్కన అగిఉన్న ట్రాక్టర్‌ను ఢీకొంది. ట్రాక్టర్ డ్రైవర్ పస్ట్ గేర్‌లో పెట్టి వెళ్ళడంతో వెంటనే ట్రాక్టర్ స్టార్ట్ అయ్యి రోడ్డు ప్రక్కన ఆటోను, బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేశ్వరరావుకు, సుబ్బారావుకు తీవ్ర గాయాలు అవ్వడంతో 108 ద్వారా తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.

విదేశాలలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ మోసం

తెనాలి మారీసుపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తానంటూ మోసం చేశాడని ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు త్రీటౌన్ ఎస్సై షేక్ కరిముల్లా తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం స్థానికి మారీసుపేటకు చెందిన కొప్పోలు సువర్ణలక్ష్మి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో పరిచయమైన హైదారాబాద్‌కు చెందిన బెల్లంకొండ యశ్వంత్ విదేశాలలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మబలికి దఫాలుగా రూ 22.50 లక్షలు వసూలు చేసినట్లు తెలిపారు. ఉద్యోగం మాట ఎత్తితే రేపుమాపు అంటూ కాలం వెళ్లదీస్తున్నాడు. దీనితో తనను మోసం చేసాడంటూ శనివారం బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరిముల్లా తెలిపారు.



శానిటేషన్ పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ రాధిక తదితరలు

పారిశుధ్యాన్ని మెరుగుపర్చండి

● మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

తెనాలి, మారీసుపేట,జూన్ 28 (ఆంధ్రజ్యోతి): పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం స్థానిక గంగానమ్మపేట 35, 36వ వార్డుల్లో జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ పనులను ఆమె క్షేత్ర స్థాయిలో అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రానున్న వర్షా కాలానికి డ్రెయిన్లలోని వ్యర్థాలను పూర్తిగా తొలగిస్తున్నామన్నారు. వర్షపు నీరు పారుదలకు అడ్డంకులు లేకుండా సక్రమంగా పారేలా చర్యలు చేపట్టామన్నారు. వార్డు ప్రజలు కూడా చెత్తను డ్రెయిన్లలో వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాడిబోయిన బ్రహ్మేశ్వరావు, గొడవర్తి సాయి హరేరాం, ఎంహెచ్‌వో డాక్టర్ ముప్పా ఏసుబాబు, టీపీవో సాంబశివరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● ఎంపీడీవో విజయలక్ష్మి



చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి

కొల్లిపర, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. శనివారం మండల పరిధిలోని చివలూరు స్వచ్ఛ సంపద తయారి కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. పంచాయతీ సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. రోడ్ల ప్రక్కన చెత్తచెదారం లేకుండా చూచుకోవాలన్నారు. కాల్వల్లో మురుగు నీరు తొలిగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ భార్గవ్, పంచాయతీ కార్యదర్శి భవాణి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

బీపీ, షుగర్ పరీక్షలు తప్పనిసరి

● మండల వైద్యాధికారి నీహ

కొల్లిపర, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి నెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలని మండల వైద్యాధికారి నీహ అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపర చివారు గుదిబండివారిపాలెంలో వైద్యాధికారులు ఫామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపును నిర్వహించారు. వైద్యాధికారులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెపీ కల్యాణి, ఏఎన్‌ఎం మణిమ్మ, డీఈవో బొమ్ము కోటిరెడ్డి, ఆశ కార్యకర్తలు ప్రేమకుమారి పాల్గొన్నారు.

గుంటూరు చానల్ మరమ్మతులు చేపట్టాలి



గుంటూరు చానల్‌ను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

పెదకాకాని, జూన్ 28(ఆంధ్రజ్యోతి): నిత్యం కొన్ని లక్షల మందికి మంచినీరు, పొలాలకు సాగునీరు అందించే గుంటూరు చానల్ గుర్రపు డెక్కతో పుడుకుపోయిందని, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని శనివారం సీపీఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ డిమాండ్ చేశారు. రైతులతో కలిసి గుంటూరు చానల్‌ను పరిశీలించిన శివాజీ మాట్లాడుతూ పెదకాకాని నుండి గోళ్ళమూడి వెళ్లే రోడ్డు కాలువ లాకులు శిధిలావస్థకు చేరాయని తెలిపారు. సత్యనారాయణ, రాజా రమేష్ రైతులు పాల్గొన్నారు.

వరుస చోరీలతో బెంబేలు

● పలు ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాల చోరీ
● పోలీసుల నిఘా లోపమే అంటున్న ప్రజలు



సైకిల్ చోరీ చేస్తున్న మైనరు బాలుడు

తెనాలి మారీసుపేట, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): తెనాలి పట్టణంలో వరుసుగా జరుగుతున్న చోరీలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇటీవల కాలంలో బంగారం కోసం నిండు ప్రాణాలు తీస్తుండగా తాజాగా బైకులు, సైకిళ్ల చోరీలు కలకలం రేకిస్తున్నాయి. గత కొంతకాలంగా పోలీసులు రాత్రుళ్ల పెట్రోలింగ్ నిర్వహించకపోవడంతో చోరీలు పెరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానిక గంగానమ్మపేటలో ఓ ఫొటో స్టూడియోలో రూ.లక్షల విలువ చేసే కెమెరాలు, రైల్వేస్టేషన్ రోడ్డులో మోటారు వైడింగ్ షాపులో విలువైన రాగి తీగలు చోరీకి గురయ్యాయి. బాలాజీరావు పేట కెవెవరం రోడ్డులో గృహాల వద్ద రాత్రిళ్ల పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాల నుంచి పెట్రోల్ చోరీ చేస్తున్నారు. చెంచుపేట అమరావతి ప్లాట్స్, నాజరుపేట, నందులపేట పలు ప్రాంతాల్లో పలు ద్విచక్రవాహనాలు చోరీకి గురియ్యాయి. తాజాగా నజరుపేటలోని ఓ అపార్ట్‌మెంట్‌లోని సైకిల్‌ని ఓ మైనర్‌బాలుడు దొంగిలించాడు. సీసీ కెమెరాలను పరిశీలించగా ఓ మైనరు బాలుడు సైకిల్ చోరీ చేయడం నమోదైంది. అదే ప్రాంతంలో పగలు రాత్రి తేడా లేకుండా చెడ వ్యసనాలకు భానిసలైన యువకులు మద్యం సేవించి అటుగా రోడ్లపై వెళ్లే మహిళలను అసభ్యకరంగా మాట్లడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మరికొంత మంది యువకులు ఇంటి తలుపులను కొడుతూ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఆప్రాంత మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు అధికారులు నిఘా పెంచి చోరీలను నియంత్రించాలని మహిళలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.



కెమెరాలు చోరీలకు గురైన కాంప్లెక్స్

వీవీ ప్యాట్స్ గోడౌన్‌ను పరిశీలించిన ఆర్డీవో

ఫిరంగిపురం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రేపూడి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు భద్రపరిచిన ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ గోడౌన్‌లను గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజ కీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్‌ను తెరిపించి భద్రతా ప్రమాణాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జే ప్రసాదరావు, ఆర్‌అండ్‌బీ ఏఈ బీ అరుణకుమారి, అగ్నిమాపకశాఖ అధికారి రాము, ఎం అరుణకుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



రేపూడి మార్కెట్ యార్డులో రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న ఆర్డీవో కే శ్రీనివాసరావు

జనసేన కార్యకర్తకు పరామర్శ

తాడేపల్లి టౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై హాస్పిటల్‌లో చికిత్స తీసుకుని ఇంటికి వచ్చిన జనసేన కార్యకర్త బత్తుల వెంకటేశ్వరరావును ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పట్టణ జనసేన అధ్యక్షుడు అంబటి తిరుపతి రావు, నేతలు శనివారం వెంకటేశ్వరరావును పరామర్శించారు. సలాం సెంటర్‌లో వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన నేతలు కాశిమాల దినేష్‌చక్రవర్తి, కిలాని శ్రీను, పండు, అల్లం నాగమల్లేశ్వరరావు, బొల్లు నానాజీ, మల్లేశ్వరరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు

● తహసీల్దార్ హెనప్రియ



నెం.17 రేషన్ దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ హెనప్రియ

పెదనందిపాడు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): రేషన్ దుకాణదారుల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెనప్రియ హెచ్చరించారు. పెదనందిపాడులోని నెం.17 రేషన్ దుకాణాన్ని శనివారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను, నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని తెలిపారు. రికార్డుల్లో, నిల్వలకు వ్యత్యాసం లేకుండా ఉండాలన్నారు. లబ్ధిదారులు ఎవరైనా రేషన్ పంపిణీపై ఫిర్యాదులు చేస్తే చర్యలు తప్పవని తెలిపారు. సమయపాలన పాటించి, దుకాణాల ఎదుట స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆమె వెంట ఆర్ఐ అబీద, సిబ్బంది ఉన్నారు.

వేమవరంలో డీ వార్మింగ్

ఫిరంగిపురం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేమవరం గ్రామంలో నుదురుపాడు పశు వైద్యాధికారి 520 గొర్రెలకు, వంద మేకలకు నట్టల నివారణ మందులను ఉచితంగా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీ వార్మింగ్ వల్ల జీవాలు ఆరోగ్యవంతమైన శరీరంతో ఉంటాయన్నారు. రైతులు రాష్ట్రం ప్రభుతత్వం ఉచితంగా ఇచ్చే నట్టల నివారణ మందులను జీవాలకు వేయించి వాటిని ఆరోగ్యవంతంగా ఉంచాలని ఆయన కోరారు.

జీబీఎస్ సేవలు అభినందనీయం

● డీఎస్పీ మురళీకృష్ణ

మంగళగిరి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): గివింగ్ బ్యాక్ టూ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సమాజ హిత కార్యక్రమాలు అభినందనీయమని గుంటూరు నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ అన్నారు. గివింగ్ బ్యాక్ టూ సొసైటీ సహకారంతో మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాల్లో ఇద్దరు చిరువ్యాపారులు తోపుడు బండ్లను అందజేశారు. ఉండవల్లి సెంటరుకు చెందిన కుక్కల దుర్గ, మంగళగిరి పట్టణం ఇందిరానగర్‌కు చెందిన దామర్ల బాబూరావులు అద్దె బండిపై చిరువ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న సొసైటీ ప్రతినిధులు తోపుడు బండ్లను తయారు చేయించి శనివారం డీఎస్పీ, మురళీకృష్ణ, తాడేపల్లి తహసీల్దారు సీతారామయ్య చేతుల మీదుగా అందజేయించారు.

విద్యార్థులకు స్టేషనరీ అందజేత

తాడేపల్లి(కుంచనపల్లి), జూన్ 28 (ఆంధ్రజ్యోతి): తమ తల్లిదండ్రులు కొండా సుబ్బారెడ్డి (అల్లం సుబ్బమ్మ) జ్ఞాపకార్థం ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన కొండా శ్రీనివాసరెడ్డి (అల్లం) వాణీ ప్రసన్న దంపతులు శనివారం కుంచనపల్లి ఎలిమెంటరీ పాఠశాలలో 150 మంది పేద విద్యార్థులకు నోటు బుక్స్, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా దాత శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాలలో పేద విద్యార్థులకు నోటు బుక్స్, స్టేషనరీ అందజేస్తున్నట్టు తెలిపారు. ఎలిమెంటరీ పాఠశాల గ్రామంలో ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విద్యార్థులతో గడపడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో మెలగాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం లంకపల్లి నాగేశ్వరరావు, వైసీపీ మండల అధ్యక్షుడు అమరా నాగేశ్వరరావు, కుంచనపల్లి సీపీఎం గ్రామ కార్యదర్శి అమ్మిశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం

● ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు, పాల్గొన్న కూటమి నాయకులు

గుంటూరు(తూర్పు), జూన్ 28(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రత్తిపాడు, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. శనివారం, స్థానిక అరండల్‌పేట, టీడీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రత్తిపాడు నియోజకవర్గ సుపరిపాలన తొలిఅడుగు సన్నాహక సమావేశంలో ఆయన ప్రసంగించారు. నాటి సంక్షోభం నుంచి బయటపడి సంక్షేమం దిశగా ప్రభుత్వం పయనిస్తుందని అన్నారు. ఏడాది కాలంలో చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం, రాజధాని పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఉపాధి కల్పన, అన్న క్యాంటీన్లు, తల్లికి వందనంతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలో ఈఎస్ఐ ఆస్పత్రి, పాత మద్రాస్ రోడ్డు విస్తరణ, గుంటూరు ఛానల్ పొడిగింపు, ఎకనామికల్ హబ్, డిస్నిల్యాండ్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని వివరించాలనే లక్ష్యంతో ప్రత్తిపాడులో జూలై 2న తొలి అడుగు కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు పేర్కొన్నారు. వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఈ కార్యక్రమం ద్వారా తిప్పికొడతామని తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, పురంధరేశ్వరీలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరిశీలకులు భీమినేని వందనాదేవి, కూటమి నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, కన్నా రవి, సాహెబ్, కల్లూరి శ్రీనివాసరావు, ఘంటసాల సోమశేఖర్, పంచుమర్తి శేషు, ఇమ్మడి మల్లికార్జునరావు, గంధం సురేష్ కార్పొరేటర్ నూకవరపు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో పారిశుధ్యం అధ్వానం

● జడ్పీ సీఈవోకి కాలనీవాసుల ఫిర్యాదు
● అధికారులపై సీఈవో ఆగ్రహం



పారిశుధ్య పనులు సక్రమంగా చేయటం లేదని జడ్పీ సీఈవోకు ఫిర్యాదు చేస్తున్న కాలనీవాసులు

తాడికొండ, జూన్ 28(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్సీ కాలనీలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని కాలనీవాసులు జడ్పీ సీఈవో జ్యోతిబసుకు ఫిర్యాదు చేశారు. శనివారం తాడికొండ ఎస్సీ కాలనీలో పర్యటించి పారిశుధ్య పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ మురికికాల్వల్లో పూడికలు సక్రమంగా తీయటం లేదని తెలిపారు. కుళాయి కనెక్షన్ కోసం తీసిన గోతులు పూడ్చకుండా అంతే వదివేస్తున్నారని చెప్పారు. దీంతో అవి పెద్ద పెద్ద గోతులుగా తయారవుతున్నాయన్నారు. దీని వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు. వర్షాలు కురిసినప్పుడు గుంతల్లోకి నీరు చేరి కనిపించక పడిపోతున్నారని తెలిపారు. పారిశుధ్య పనులు తూతూ మంత్రంగా చేస్తున్నారని తెలిపారు. స్పందించిన జడ్పీ సీఈవో జ్యోతిబసు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలో సీసీ రోడ్లు కూడా వేయలేదని, పారిశుధ్య పనులు సక్రమంగా ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. అయితే శనివారం మధ్యాహ్నం నుంచి పంచాయతీ కార్మికులు పారిశుధ్య పనులు చేపట్టారు. జడ్పీసీఈవో వెంట ఎంపీడీవో సమతా వాణి, ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ అరుణ్‌కుమార్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

బీసీలకు వెన్నుదన్నుగా కూటమి : దానబోయిన



మహేష్‌ను అభినందిస్తున్న దానబోయిన సుందరరావు తదితర టీడీపీ నేతలు

మంగళగిరి సిటీ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తుందని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడిగా నియమితులైన పడవల మహేష్‌ను శనివారం పలువురు టీడీపీ నేతలు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దానబోయిన మాట్లాడుతూ తెలుగుదేశం ఆవిర్భావం నుంచి నాడు ఎన్టీఆర్ మొదలుకుని నేడు సీఎం చంద్రబాబు వరకు బీసీలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. బీసీలకు రాజకీయాల్లో 35 శాతం రిజర్వేషన్లు కల్పించడంతోపాటు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం టీడీపీకే చెల్లిందన్నారు. బీసీలకు రక్షణ చట్టం కోసం మంత్రివర్గంలో తీర్మానం చేసి చట్టం తీసుకురావడానికి కూడా కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి నారా లోకేశ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో మంగళగిరి ఆదర్శ నియోజకవర్గంగా వృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సాధికార సమితి సభ్యుడు జొన్నాదుల బాలకృష్ణ, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు వాకా మాధవరావు, నేతలు సింహాద్రి రామారావు, రుద్రు మురళీ, నల్లగొర్ల శ్రీరామకృష్ణ పాల్గొన్నారు.

డిజిటల్ మోసాలపై మహిళల్లో అవగాహన పెంచాలి

● బీవోఐ విశ్రాంత మేనేజర్ శంకరరావు



అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న శంకరరావు

దుగ్గిరాల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ రుణాలతో పాటు బ్యాంకింగ్ మోసాలు, డిజిటల్ నగదు బదిలీలపై మహిళలకు అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలని ఆర్సెటీస్ రిసోర్స్ పర్సన్, బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత మేనేజర్ ఆర్ఎస్ శంకరరావు అన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో సమీకృత గ్రామీణ గిరిజనాభివృద్ధి సంస్థ, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. శంకరరావు మాట్లాడుతూ డిపాజిటర్ ఎడ్యుకేషన్, ప్రభుత్వ పథకాలు, డిపాజిటర్ల హక్కులు, రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఎర్రు సాంబశివరావు మాట్లాడుతూ అటల్ పెన్షన్ యోజన, కెవైసీ ఆవశ్య కత, పంటల బీమా గురించి తెలియజేశారు. సమన్వయకర్త షేక్ హుస్సేన్ మైక్రోఫైనాన్స్, డార్మెంట్ ఖాతాల ప్రమాదాలు, డిజిటల్ మోసాలపై అవగాహన కల్పించారు. ఏపీఎం సురేష్, యానిమేటర్లు, మహిళలు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా నిరసన



తుళ్లూరులో నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

తుళ్లూరు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి) : కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకు కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని పని గంటల పెంపును నిలిపివేయాలంటూ తుళ్లూరులో శనివారం పని విరామ సమయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్‌లను అమల్లోకి తీసుకొస్తే కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులన్నీ హరించుకుపోతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాజధాని డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం రవి, ఎం భాగ్యరాజు కోరారు. వేతనాల చెల్లింపు చట్టం, కనీస వేతన చట్టం బోనస్ చెల్లింపు చట్టం సమాన పనకి సమాన వేతన చట్టం రద్దు అవుతాయన్నారు. లేబర్ కోడ్స్ రద్దు కోసం 17 అంశాల చార్టర్ ఆఫ్ డిమాండ్‌ల సాధన కోసం ఈ సర్వత్రిక సమ్మె జరుగుతుందని అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మికుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి : డీఎల్‌పీవో



సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో శ్రీనివాసరావు

ప్రత్తిపాడు, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో తడిపొడి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలని డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మండలపరిధిలోని తుమ్మలపాలెం సుప్రీం ఎల్‌టీసీ సెంటర్ నందు మూడు మండలాల డిప్యూటీ ఎంపీడీవో, కార్యదర్శులకు శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తడిపొడి చెత్తలను వేరుగా సేకరించే విధంగా చర్యలు చేపట్టాలని, పోస్టర్లు, మైకు ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, మురుగు కాలువల్లో వ్యర్థాలు వేయరాదని, వేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివపార్వతి, డిప్యూటీ ఎంపీడీవోలు ఆదంషఫీ, రవికుమార్, మండల రీసోర్స్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగునకు చర్యలు

● ఎంపీడీవో శివపార్వతి

ప్రత్తిపాడు, జూన్ 28(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్య మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీడీవో శివపార్వతి అన్నారు. మండలపరిధిలోని యనమదల గ్రామంలో పంచాయతీలో జరుగుతున్న ఇంటింటి చెత్తసేకరణ కార్యక్రమాన్ని శనివారం ఆమె పరిశీలించారు. తడి, పొడి చెత్తలను వేరుగా సేకరించాలని, సేకరించిన వ్యర్థాలను కేంద్రాలకు తరలించి, కంపోస్టు ఎరువును తయారు చేసి పంచాయతీలకు నిధులు సమకూర్చుకోవాలన్నారు. పంచాయతీ సిబ్బంది విధుల్లో అలసత్వం వహించరాదని, సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట కార్యదర్శి ఉన్నారు.

స్వచ్ఛ లక్ష్యాలను అధిగమించాలి : ఎంపీడీవో



పెద్దివారిపాలెంలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో యుగకీర్తి, ఈవోపీఆర్డీ రవికుమార్

కాకుమాను, జూన్ 28(ఆంధ్రజ్యోతి): ప్రతి గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచాలని ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛ లక్ష్యాలను అధిగమించాలని ఎంపీడీవో యుగకీర్తి అన్నారు. మండలపరిధిలోని పెద్దివారిపాలెంలో శనివారం చెత్త సేకరణ జరుగుతున్న తీరును వేకువజామునే గ్రామానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చెత్త సేకరణ గురించి ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించారు. ప్రతి రోజు విధిగా గ్రీన్ అంబాసిడర్‌లు గ్రామాల్లో చెత్త సేకరించి సేకరించిన చెత్త సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ ప్లాంట్‌కు తరలించాలని సూచించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించాలని ప్రజలు సహాయ సహకారాలు అందించి స్వచ్ఛ పెద్దివారిపాలెంలో భాగస్వామ్యులు కావాలని తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రవికుమార్ పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తతో సంపద తయారీ


● డీపీవో నాగసాయికుమార్



పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న నాగసాయికుమార్

గుంటూరు(తూర్పు), జూన్ 28(ఆంధ్రజ్యోతి): తడి, పొడి చెత్తను వేరుగా సేకరిస్తే తద్వారా సంపదను సృష్టించుకోవచ్చని జిల్లా పంచాయితీ అధికారి బీ నాగసాయికుమార్ అన్నారు. రూరల్ మండలం, గోర్లవారిపాలెంలో శనివారం ఆయన పర్యటించి తడి, పొడి చెత్త సేకరణపై గ్రామస్థులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులు, ఓహెచ్ఎస్ఆర్ వద్ద క్లోరినేషన్, ట్యాంక్ క్లీనింగ్ వంటి పనులను పరిశీలించారు. సంపద తయారీ కేంద్రాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శికి సూచనలు ఇచ్చారు. అనంతరం వెంగళాయపాలెంలో జరుగుతున్న పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమానికి హాజరై సిబ్బందికి ఆయన తగు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, డిప్యూటి ఎంపీడీవో శ్రీనివాసరావు, ఫిరంగిపురం, మేడికొండూరు మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థినిక ఆర్థికసాయం



విద్యార్థిని పావనికి చెక్కు అందజేస్తున్న పలగాని శ్రీనివాసరావు

తాడేపల్లి టౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): చదువు నిమిత్తం ఓ విద్యార్థినికి రామ్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం అందజేసింది. దుగ్గిరాల మండలం రేవేంద్రపాడుకు చెందిన పీటా పావని ఇంటర్ పూర్తి చేసి ఇంజనీరింగ్ విద్యలో సీటు తెచ్చుకుంది. ఆర్థిక అవసరాల నిమిత్తం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న రామ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, రామ్ హాస్పిటల్ నిర్వహకులు తాడేపల్లికి చెందిన డాక్టర్ పలగాని శ్రీనివాసరావు శనివారం ఆ విద్యార్థినికి రూ.10వేలను చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు పలగాని శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెద్దలు కంచర్ల కాశయ్య, లచ్చి తులసీదాస్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

● ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి

తాడేపల్లి టౌన్, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం తాడేపల్లి పట్టణం ముత్యాలునగర్‌లో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లుగా ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెరగక, పెరిగిన ధరలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మున్సిపల్ కార్మికులందరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరుతూ జూలై 1న అన్ని పట్టణాల్లో మున్సిపల్ కార్మికులతో కళ్లకు గంతలు కట్టి నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలన అందరి బాధ్యత

● ఈగల్ టీం డీఎస్పీ సింగయ్య



సదస్సులో మాట్లాడుతున్న ఈగల్ టీం డీఎస్పీ సింగయ్య

మంగళగిరి, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాల నిర్మూలన సమాజంలో అందరి బాధ్యత అని గుంటూరు ఈగల్ టీం డీఎస్పీ సింగయ్య అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) ఆధ్వర్యంలో శనివారం మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలోని డాన్‌బోస్కో ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహనా సదస్సు నిర్వహించారు. డీఎస్పీ సింగయ్య మాట్లాడుతూ మత్తు పదార్థాల దుర్వినియోగంపై ఉక్కుపాదం మోపడానికి ఈగల్ టీం తీవ్రంగా కృషి చేస్తుందని చెప్పారు. యువత చెడు అలవాట్లకు దూరంగా వుండాలని, ఇలాంటి కేసుల్లో ఇరుక్కుంటే చట్టపరంగా కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మత్తు పదార్థాలను తీసుకున్నా, రవాణా చేసినా నేరంగానే పరిగణించబడుతుందన్నారు. ఏఎన్‌యూ ప్రొఫెసర్ ఆర్‌వీఎస్ఎస్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. సీఎస్ఆర్ డైరెక్టర్ బి.బబిత మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై యువత అవగాహన పెంచుకుని, సమాజ మార్పు కోసం తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాన్‌బోస్కో పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నబాబు, సీఎస్ఆర్ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం వెంకటరమణ, ఈగల్ టీం సీఐ రాంబాబు, ఎస్ఐ సునీల్, సీహెచ్ ఇశ్రాయేలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చలపతి ఫార్మసీలో స్వచ్ఛ భారత్‌పై అవగాహన సదస్సు



కళాశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

తాడికొండ, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మోతడక చలపతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మొదటి సంవత్సరం బీ ఫార్మసీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు. క్లీన్ అండ్ గ్రీన్‌లో భాగంగా వివిధ ఔషధ మొక్కలను నాటారు. ఔషధ మొక్కలు నాటడం ద్వారా మెడిసినల్ గార్డెను అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా చలపతి కాలేజీ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ఎన్ వెంకటరామారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో స్వచ్ఛత, మొక్కల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థుల్లో స్వచ్ఛతపై అవగాహన కలిగిస్తూ, పర్యావరణాన్ని రక్షించడంలో తమ పాత్రను గుర్తు చేశారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయటంతో చలపతి విద్యాసంస్థల అధినేత వైవీ ఆంజనేయులు విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చిలువూరులో ఖాజాసాహెబ్, సుహానాలకు రూ.4లక్షల నగదు చెక్కును అందిస్తున్న ఎంపీపీ జబీన్, సీతారామయ్య, జయలక్ష్మి తదితరులు

దుగ్గిరాల, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): చిలువూరులో ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు చెక్కును కూటమి నాయకుల చేతుల మీదుగా శుక్రవారం అందించారు. గ్రామానికి చెందిన, ఖాజాసాహెబ్, సుహానాలకు వారి చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం, స్థానిక నాయకులను వెంటబెట్టుకుని, రాష్ట్ర విద్య, ఐటీ, మానవవనరుల శాఖామంత్రి నారా లోకేశ్‌ను కలిసి ఆర్థికసాయం కోరారు. స్పందించిన లోకేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.4లక్షలు మంజూరు చేయించారు. ఎంపీపీ జబీన్, సర్పంచ్ చిలువూరు మాణిక్యం, ఎంపీటీసీ రోజ మరియమ్మ, తోటకూర సీతారామయ్య, మాజీ జడ్పీటీసీ యేళ్ల జయలక్ష్మి, శేషగిరి, ఏసుపాదం, నూరుద్దీన్, సలాలుద్దీన్, పలువురు ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు. సర్పంచ్ సీఎం సహాయనిధి నుంచి నగదు మంజూరు చేయించినందుకు గానూ మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

మేజరు కాలువ పూడిక తీత పనులకు శ్రీకారం



కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు నరసింహా రావు

ఫిరంగిపురం, జూన్ 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేరికపూడి మేజరు కాలువ, మైనర్ కాలువల పూడికతీత పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. టీడీపీ మండల అధ్యక్షుడు మండవ నరసింహారావు కొబ్బరికాయ కొట్టి పొక్లెనర్‌తో కాలువ పనులను ప్రారంభింప చేశారు. సుమారు కిలో మీటరు పొడవు ఉన్న కాలువను ఐదు సంవత్సరాలుగా పాటు బెట్టి ఉండటంతో కాలువ పూర్తిగా మూసుకు పోయి పొలాలకు నీరు అందవ పోవటంతో కాలువలోని తూటు కాడ, ముళ్ళ కంచెలు, జమ్ము తొలగింపు, మట్టి పూడికతీత పనులను చేపట్టామని పొనుగుపాడు గ్రామ నాయకులు కర్లపూడి రాఘవరావు తెలిపారు. కార్యక్రమంలో పొనుగుపాడు గ్రామ అధ్యక్షుడు ధూళిపాళ్ళ కృష్ణ, పచ్చ సుబ్బారావు, షేక్ హుస్సేన్, డీసీ వైస్ ప్రెసిడెంట్ రాతోకల చంద్రమౌళి, కొంగర శ్రీనివాసరావు, తూబాటి వెంకటరత్నం, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో మలేరియా మాసోత్సవ ర్యాలీ



దుగ్గిరాలలో మలేరియా మాసోత్సవ ర్యాలీలో పాల్గొన్న జిల్లా మలేరియా అధికారి మురళీకృష్ణ, డాక్టర్ రహ్మాన్, వైద్యసిబ్బంది

దుగ్గిరాల, జూన్ 28(ఆంధ్రజ్యోతి): దుగ్గిరాలలో మలేరియా మాసోత్సవ ర్యాలీ శనివారం నిర్వహించారు. స్థానిక జడ్పీహైస్కూల్ విద్యార్థులతో కలిసి గ్రామవీధుల్లో ఫ్లెక్సీ చేతపట్టి మలేరియా రహిత సమాజం కోసం పాటుపడదాం.. మలేరియా అంతం మనతోనే అంటూ నినాదాలు చేస్తూ దుగ్గిరాల హైస్కూల్ నుంచి మెయిన్‌రోడ్‌లో శివాలయం మీదుగా పఈహెచ్‌సీ వరకూ ర్యాలీ కొనసాగించారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మురళీకృష్ణ, పీహెచ్‌సీ డాక్టర్ అబ్దుల్‌రహ్మాన్, హెల్త్ ఎడ్యుకేటర్ వంకదార సుబ్బారావు, ఎంఈఓ కాజ లక్ష్మీనారాయణ, హెచ్ఎం మన్నవ జయరత్నరాణి, పీహెచ్ఎన్ స్వాతి, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.